

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

ఆదివారం, 1 జూన్ 2025 | 8 పేజీలు

మదనపల్లెలో కరోనా కేసు నమోదు

ఉద్యోగ వేటకు కేరళకు వెళ్లి కరోనా బారిన పడ్డ నిరుద్యోగి

విశాలాంధ్ర- మదనపల్లె : మదనపల్లె లో మొదటి కరోనా కేసు నమోదు అయింది. ఏపీ తో పాటు పొరుగు రాష్ట్రాలలో ఉన్న కరోన, ప్రస్తుతం మదనపల్లెకు పాకింది. శనివారం మదనపల్లె లో ఓ కరోనా కేసు బయటపడడంతీవ్ర కలకలం రేపుతోంది. పట్టణానికి చెందిన చెందిన ఓ నిరుద్యోగ యువకుడు ఆరు నెలల క్రితం ఉద్యోగ వేటలో భాగంగా కేరళకు వెళ్ళాడు. అక్కడ పని చేస్తుండగా దగ్గు జ్వరం తో మంచం పట్టాడు. మదనపల్లెలో ఉండే తన సోదరికి ఫోన్ చేయగా ఆమె వెంటనే వెళ్లి తమ్మునికి కేరళలోని ఎర్నాకులం మెడికల్ సెంటర్లో వైద్య పరీక్షలు చేయించడంతో కోవిడ్ పాజిటివ్ రావడంతో కంగుతింది. వెంటనే చికిత్సలు చేయించి తమ్మున్ని కేరళ నుంచి మదనపల్లికి తీసుకొచ్చి హొమ్ క్వారెంటయిన్లో ఉంచింది. ఇంట్లో కుటుంబీకులకు కోవిడ్ పాజిటివ్ రాకకుండా తన తమ్ముణ్ణి మదనపల్లి జిల్లా ఆస్పత్రిలోని వార్డులో చేర్చుకుని వైద్య చికిత్సలు అందించాలని ఆ మహిళ ఉన్నతాధికారులను చేతులు జోడించి అభ్యర్థిస్తోంది. జిల్లా కలెక్టర్, డి ఎం అండ్ హెచ్ ఓ లు స్పందించాల్సి ఉంది.

యోగ కార్యక్రమ ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : జూన్ ఒకటో తేదీన స్థానిక వైయస్సార్ స్టేడియంలో నిర్వహించనున్న యోగా కార్యక్రమ ఏర్పాట్లను శనివారం సాయంత్రం అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి పరిశీలించారు. స్టేడియంలోపల స్టేజి, యోగా చేసే ప్రాంగణాన్ని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. 30 సెక్టార్లుగా విభజించుకుని వందమందికి ఒక అధికారిని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అలాగే స్టేడియంలోని నాలుగోవైపులా త్రాగునీటి వసతులు కల్పించాలన్నారు. అలాగే మెడికల్ టీమ్, అంబులెన్స్‌లను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. యోగాంధ్ర కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు ప్రణాళికాబద్ధంగా అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కుటుంబాలను,పిల్లలను యోగ కార్యక్రమంలో భాగస్వామ్యం చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మనోజ్ కుమార్ రెడ్డి, కడప ఆర్డీవో జాన్ ఇర్విన్, డీఈవో శంషుద్దీన్, మెప్మా పిడి కిరణ్ కుమార్, డిఆర్డిఏ ఇంచార్జి పిడి

యోగాతో ఆరోగ్యానికి రక్షణ

అన్నమయ్య జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్

విశాలాంధ్ర -నందలూరు: ఆరోగ్యం పట్ల అవగాహన పెంచుతూ సంపూర్ణ శారీరక - మానసిక శ్రేయస్సును లక్ష్యంగా చేసుకొని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన యోగాంధ్రా కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో రాధాకృష్ణం రాజు ఆధ్వర్యంలో సౌమ్యనాథ స్వామి ఆలయ ఆవరణంలో శనివారం ఉదయం యోగా శిబిరం నిర్వహించారు. ఆధ్యాత్మికత నిండిన ఆలయ పరిసరాల్లో యోగా సాధన సాగడంతో పాల్గొన్న వారికి ఓ ప్రత్యేక అనుభూతి కలిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అన్నమయ్య జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగాంధ్ర కార్యక్రమం ద్వారా రోజుకు కేవలం 30 నిమిషాలు యోగా చేస్తే ఆరోగ్యం,శారీరక దృఢత్వం, మానసిక శాంతి సిద్ధిస్తాయని అన్నారు. అనంతరం యోగా ఆసనాలు, ప్రాణాయామం, ధ్యానం నిర్వహించి వాటి లాభాలను వివరించారు. ఇందులో భాగంగా మొదట ఉదయం ఆరున్నర గంటలకు ప్రారంభమైన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. రాజంపేట హైదర్ నగర్ కు చెందిన న్యాయ శాస్త్రం రెండో సంవత్సరం చదువుతున్న ఆర్ ఏ ఈ మహిధ్య వేసిన యోగాసనాలు అందరిని అబ్బురపరిచాయి. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, డీఎఫ్ఓ జగన్నాథ్ సింగ్, సబ్ డిఎఫ్ఓ సుబ్బరాజు, జిల్లా పర్యాటక అధికారి నాగభూషణం, డిఆర్డిఓ, డ్వామా పీడీలు వెంకటరత్నం, జిల్లా ఎక్సైజ్ అధికారి మధుసూదన్, విద్యుత్ శాఖ ఎస్ఈలు దయాకర్ రెడ్డి, సహదేవరెడ్డి, శ్రీనివాస రెడ్డి, డిఎంహెచ్ఓ ఉషశ్రీ, డీఎస్డిఓ గౌస్ భాషా, పశుసంవర్ధక శాఖ అధికారి మరియు మండల స్పెషల్ అధికారి గుణశేఖర్ పిళ్ళై, తహసిల్దార్ పుల్లారెడ్డి, ఈవోపీఆర్డి సునీల్ కుమార్, ఎంపీడీవో రాధాకృష్ణంరాజు, మండల అధికారులు, పట్టణ ప్రముఖులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సచివాలయాలా? కాలక్షేప నిలయాలా?

- సచివాల సిబ్బందిపై లోపించిన ఉన్నతాధికారుల పర్యవేక్షణ

విశాలాంధ్ర -ఖాజీపేట : రాష్ట్ర ప్రభుత్వం అందించే పలు సంక్షేమ కార్యక్రమాలను సచివాలయాల ద్వారా ప్రజలకు చేరువేయడం సిబ్బంది కర్తవ్య నిర్వహణ అయితే ప్రస్తుతం సచివాలయ వ్యవస్థ పై ఉన్నత అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో సచివాలయాలు సిబ్బందికి కాలక్షేపనిలయాలుగా మారిపోయాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. అందుకు ఉదాహరణగా ఖాజీపేట మండల పరిధిలోని నాగసానిపల్లి గ్రామ సచివాలయంలో శనివారం మధ్యాహ్నం రెండు గంటలకే సచివాలయం మూత వేసి సచివాలయ సిబ్బంది వెళ్లిపోవడంతో సచివాలయ పరిధిలోని ప్రజలు పనుల అవసర నిమిత్తం సచివాలయానికి రాగా సచివాలయంలో ఉద్యోగస్తులు ఎవరూ లేకపోవడంతో సచివాలయ సిబ్బందిని పై అధికారులను విమర్శిస్తూ వెనుతిరిగి వెళ్లారు. ఇప్పటికైనా ఉన్నత అధికారుల స్పందించి సచివాలయ సిబ్బందిపై పర్యవేక్షిస్తూ సచివాలయాల ద్వారా ప్రజల అవసరాలను తీర్చే విధంగా తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

నాగసానిపల్లి పంచాయతీ సెక్రెటరీ వివరణ

నాగసానిపల్లె సచివాలయం మధ్యాహ్నం రెండు గంటలకే మూసి వేసిన విషయంపై పంచాయతీ సెక్రెటరీ పుల్లయ్య వివరణ ఇస్తూ ప్రభుత్వ ఆదేశాల మేరకు శనివారం రోజు పెన్షన్ పంచేందుకు సిబ్బంది అందరూ ఉదయం 6.30 కి సచివాలయంకు వచ్చారని పెండింగ్‌లో ఉన్న లబ్ధిదారులకు పెన్షన్ పంచుతూ ఫీల్డ్‌లో ఉండిపోయామని అలాగే కొంతమంది సిబ్బంది యోగ ఆంధ్ర సర్వే కూడా చేస్తున్నారని పేర్కొన్నారు.

మామిడి రైతులకు గిట్టుబాటు ధర కోసం

ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతాం: ఎమ్మెల్యే, ఛైర్మెన్

విశాలాంధ్ర- రైల్వేకోడూరు: మామిడి రైతులు నష్టపోకుండా గిట్టుబాటు ధర కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి న్యాయం చేస్తామని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్, కడప కుడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మెన్ తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కారూపానందరెడ్డి రైతులకు హామీ ఇచ్చారు. శనివారం సాయంత్రం ప్రయివేటు మామిడి కాయల యార్డులో తిమ్మిశెట్టిపల్లి మణి (కొడిమణి) మండి వద్ద ఏర్పాటు చేసిన రైతు సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల అబివృద్ధి కోసం కృషి చేస్తుందన్నారు. రైతుల కోరిక మేరకు రూపానందరెడ్డి అన్నమయ్య జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ తో మొబైల్ లో మాట్లాడారు. స్పందించిన కలెక్టర్ మామిడి కిలో 10 రూపాయలు తగ్గకుండా ఉండేందుకు సంబంధిత ప్రభుత్వ మార్కెట్ స్టేట్ కమీషనర్ దృష్టికి తీసుకుపోయి మాట్లాడి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. రైతు నాగినేని వెంకటరమణ మాట్లాడుతూ మామిడి రైతులు ప్రతి సంవత్సరం తీవ్రంగా నష్టపోతున్నారు. ఈ సారైనా రైతులకు నష్టం జరగకుండా కృషి చేయాలని కోరారు. ఎమ్మెల్యే, ఛైర్మెన్ ఇద్దరు రైతుల మీద దయ పెట్టి గిట్టుబాటు ధర కల్పించి ఆదుకోవాలన్నారు. అంగన్ వాడి కేంద్రాలకు, తిరుమల తిరుపతి దేవస్థానము కు,జ్యూస్ కంపెనీలతో మామిడికాయ సరఫరా చేసే విదంగా మాట్లాడి గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు. గతంలో చంద్రబాబునాయుడు హయాం లో గిట్టుబాటు ధర కోసం ప్రభుత్వం సబ్సిడీ ఇచ్చిందన్నారు. రైతులకు గిట్టుబాటు ధర వచ్చే విధంగా ఆలశ్యం చేయకుండా తక్షణం స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు. మామిడి కోతలు జరుగుతున్నాయన్నారు. మామిడి రైతులకు ఇచ్చిన హామీలను తక్షణం అమలయ్యే విదంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో ముక్కా సాయివికాస్ రెడ్డి, బత్తిన వేణుగోపాల్ రెడ్డి, తాతంశెట్టి నాగేంద్ర, పిసిఎన్ బ్రదర్స్ పగడాల చంద్రశేఖర్, వెంకటేష్, తిమ్మిశెట్టిపల్లి మణి,యామల సిద్దేశ్వర,మద్దిన గిరినాయుడు, తిరుపతి శేఖర్,కొలవల సుబ్బరామిరెడ్డి, సంగరాజు రవికుమార్ రాజు, కంచిరాజు రామరాజు, మునిపెంచల్ రెడ్డి,శ్రీరాం గణేష్,మామిడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి చౌక దుకాణాల ద్వారా

రేషన్ పంపిణీ..!!

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా జూన్ 1వ తేదీ నుండి జిల్లా వ్యాప్తంగా రేషన్ పంపిణీని రేషన్ షాపుల ద్వారా మాత్రమే పంపిణీ చేయనున్నట్లు జేసీ అదితిసింగ్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ రేషన్ పంపిణీ కార్యక్రమం డీలర్ల ద్వారా ఆదివారాలు మరియు సెలవు దినాలతో సహా.. 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు 15 రోజుల పాటు నిర్వహించడం జరుగుతుందన్నారు. నిత్యావసర సరుకులు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు మరియు సాయంత్రం 4 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు కార్డుదారులకు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. పోర్టబిలిటీ సౌకర్యం అందుబాటులో ఉన్నందున, కార్డుదారులు తమకు సమీపంలోని ఏ రేషన్ షాప్ నుండైనా సరుకులు పొందవచ్చని, ఈ సౌకర్యాన్ని రైస్ కార్డుదారులందరూ సద్వినియోగం చేసు కోవచ్చన్నారు. 65 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్నవారు లేదా అంగ వైకల్యం ఉన్నవారు లేదా అనారోగ్యముతో మంచం మీద ఉన్న కార్డుదారుల ఇంటీ వద్దకే.. డీలరు 1వ తేదీ నుంచి 5వ తేదీ వరకు మధ్యాహ్నం 12 గం. నుండి 4 గం. లోపల రేషన్ సరుకులను పంపిణీ చేస్తారని జేసీ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

ట్రాన్స్ కో అధికారుల నిర్లక్ష్యం

విధి నిర్వహణలో కరెంట్ షాక్‌కు గురైన జేఎల్ఎం

ఎల్ సి తీసుకున్న లైను కాకుండా మరో ఫోల్ ఎక్కించడంతో ప్రమాదం

ప్రాణాపాయ స్థితిలో జెఎల్ఎమ్

కేసు నమోదు కాకుండా విఫల యత్నం చేసిన అధికారులు

విశాలాంధ్ర- మదనపల్లె :ట్రాన్స్ కో అధికారుల నిర్లక్ష్యం కారణంగా సచివాలయంలో జూనియర్ లైన్ మెన్ గా విధులు నిర్వహించే బాలకృష్ణ అనే వ్యక్తి ప్రమాదానికి గురై ప్రాణాపాయ స్థితికి చేరుకున్నాడు. కరెంటు ఫోల్ ఎక్కాల్సిన డ్యూటీ తనది కాకపోయినా అధికారుల తీవ్ర ఒత్తిడి, నిర్లక్ష్యం కారణంగా పోల్ ఎక్కి కరెంటు షాక్ కు గురై తీవ్రంగా గాయపడ్డాడు. ఈ సంఘటన శనివారం బి.కొత్తకోట మండలంలో జరిగింది. బాధితుని కథనం మేరకు నిమ్మనపల్లి మండలం సాకిబండవారి పల్లికి చెందిన రామనాథ్ కుమారుడు బాలకృష్ణ (29) పిటిఎం మండలం, కందుకూరు సచివాలయంలో జూనియర్ లైన్ మేన్ గా విధులు నిర్వహిసు న్నాడు. పిటియం ఫ్లీడర్ ఇన్సిలేటర్ బ్లాస్ట్ అవ్వడంతో లైన్ బ్రేక్ డౌన్ అయ్యింది. దీంతో కరెంటు సరఫరా నిలిచిపోయింది. కరెంట్ మరమ్మతులు చేసే క్రమంలో లైన్ ఇన్స్పెక్టర్ పిటియం 132/ 33 కెవి పిటియం ఫ్లీడర్ ఎల్ సి తీసుకున్నారు. కానీ జేఎల్ఎం బాలకృష్ణ ను వరికసువుపల్లి ఫ్లీడర్ లైన్ లో ఉన్న పోల్ ను ఎక్కించారు. 33 కెవి లైన్ కావడంతో సాధారణంగా లైన్ బ్రేక్ అయితే ఏఈఈ, ఏఈ లైన్ క్లియరెన్స్ తీసుకొని వారి పర్యవేక్షణలో మరమ్మత్తు చేయాల్సి ఉంది. ఇవేమీ పట్టించుకోని లైన్ ఇన్స్పెక్టర్ రమణ తనే లైన్ క్లియరెన్స్ (ఎల్ సి) పిటియం సబ్ స్టేషన్ 33 కేవీవి తీసుకొని, విధుల్లో తీవ్ర నిర్లక్ష్యం వహిస్తూ జేఎల్ఎం బాలకృష్ణ ను ఎల్ సీ తీసుకోని వరికసువుపల్లి లోని మరో ఫోల్ ను ఎక్కించడంతో ఒక్కసారిగా కరెంట్ షాక్ కు గురై కింద పడిపోయాడు. దీంతో తీవ్ర గాయాలైన బాలకృష్ణను లైన్స్పెక్టర్ రమణ, సీనియర్ అసిస్టెంట్ గురు భాస్కర్, తదితర లైన్ మ్యాన్లు బాధితున్ని హుటాహుటిన మదనపల్లిలోని ప్రైవేట్ ఆసుపత్రి తీసుకెళ్లారు. గుట్టు చప్పుడు కాకుండా చికిత్సలు అందించి ఈ విషయాన్ని బయటకు పొక్కనీయకుండా విఫల ప్రయత్నాలు చేశారు. తమను కాదని కేసులు అంటే మీరే చూపించుకోవాలని, ఏం జరిగినా మాకు సంబంధం లేదని కుటుంబ సభ్యులను బెదిరించారు. కేసు నమోదు కాకుండా విశ్వప్రయత్నాలు చేశారు. దీంతో అధికారుల ఒత్తిడికి తలొగ్గిన కుటుంబ సభ్యు లు తమ బిడ్డ బాగుంటే చాలనుకొని వారు చెప్పినట్లే విని ప్రైవేట్ హాస్పిటల్ కు తీసుకెళ్లా రు. దుకు మొగ్గు చూపారు. ఈ క్రమంలో సమాచారం అందుకున్న సిఐటియు ఉపాధ్యక్షులు శ్రీనివాసులు అక్కడికి చేరుకొని మీ తప్పిదం లేకపోతే ఎందుకు ఎమ్మెల్సీ చేపించలేదని, దొంగ చాటుగా వైద్యం చేయించాల్సిన అవసరం ఏమొచ్చిందని, కుటుంబ సభ్యులను ఎందుకు బెదిరిస్తున్నారని ప్రశ్నించారు. బాలకృష్ణ కు జరగరానిది జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని నిలదీశారు. వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లి ప్రభుత్వ వైద్యులతో పరీక్షలు చేయించగా బాధితుడు బాలకృష్ణకు ఎనిమిది ఎముకలు విరిగినట్లు తెలిపారు. దీంతో మెరుగైన వైద్యం కోసం బెంగుళూరు కు రెఫర్ చేశారు. తమకు న్యాయం చేయాలని బాధితుని కుటుంబ సభ్యులు కోరుతున్నారు.పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

ప్రజలను ఆకట్టుకున్న కళా ప్రదర్శన

విశాలాంధ్ర-రాయచోటి: అన్నమయ్య జిల్లా వైద్య ఆరోగ్య శాఖ జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో నటరాజ కళా బృందం వారిచే ఎయిడ్స్ వ్యాధి చైతన్య కార్యక్ర మాలను వీధి నాటకం ప్రదర్శన ప్రజలను ఆకట్టుకుంది. గాలివీడు మండలం బస్టాండ్ సమీపంలో శనివారం నటరాజ కళాబృందం వారిచే వీధి నాటకం ద్వారా ఎయిడ్స్ వ్యాధి ఎలా సంక్రమిస్తుంది వ్యాధి వస్తే ఎలాంటి వైద్యం పొందాలి ప్రభుత్వం ఎయిడ్స్ నివారణకు ఎలాంటి చర్యలు తీసుకుంటుంది వీధి నాటకం ద్వారా ప్రజలలో చైతన్యం కల్పించారు. ప్రదర్శనలో ప్రజల ఉద్దేశించి ప్రజా చైతన్య సేవా సంఘం ప్రాజెక్టు మేనేజర్ టి.స్వాతి మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి నివారణకు తమ సంస్థ పనిచేస్తుందని తాము తమ సిబ్బంది అనునిత్యం ఎయిడ్స్ నివారణ కొరకు పలుచోట్ల ప్రదర్శనలు ర్యాలీలు సమావేశాలు నిర్వహించి ప్రజల్లో చైతన్యం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓఆర్ డబ్ల్యుఎస్ అంజనమ్మ, చంద్రకళ, పిఈ నాగేశ్వరమ్మ, ఎల్ డబ్ల్యుఎస్ డిఆర్ పి అల్లావలీ, ప్రజలు పాల్గొన్నారు.

కోవిడ్-19 పై జిల్లా ప్రజలు ఆందోళన పడవద్దు

విశాలాంధ్ర-రాయచోటి:కోవిడ్-19 జిల్లా ప్రజలు ఆందోళన పడవద్దని, దానిని ఎదుర్కోవడానికి అన్ని రకాలుగా సంసిద్ధంగా ఉన్నామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఉష్శశ్రీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మదనపల్లి పట్టణానికి చెందిన నాగేంద్ర(27)కు కోవిడ్ పాజిటివ్ గా తేలిందని చెబుతూ వాట్సాప్లో సర్కులేట్ అవుతున్న ఒక మెసేజ్ పై స్పందించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఉష్శశ్రీ, నాగేంద్రకు ఆర్టిపిసిఆర్ టెస్టింగ్ తరువాతే కోవిడ్-19 ను నిర్ధారణ చేయగలుగుతామన్నారు. అనంతరం నాగేంద్ర చెల్లెలు నాగేంద్ర రిపోర్టులతో మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రిలో సంప్రదించగా నాగేంద్రను ఆర్టిపిసిఆర్ టెస్ట్ కొరకు ఆసుపత్రికి తీసుకురావాలని, ఒక వేళ పాజిటివ్ గా తేలితే ప్రభుత్వ ఆసుపత్రిలోనే కారంటైన్ చేయిస్తామని వైద్యులు తెలిపారని పేర్కొన్నారు. శనివారం సాయంత్రం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు నాగేంద్ర తో మాట్లాడగా తిరుపతి స్విమ్స్ ఆసుపత్రికి వెళుతున్నానని, ఆర్టిపిసిఆర్ టెస్టు ద్వారా కోవిడ్ నిర్ధారణ అయితే స్విమ్స్ లోనే క్వారంటైన్ చేయించుకుంటానని అధికారులకు తెలియజేశారని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తెలిపారు. నాగేంద్ర తన ఇంటికి రానప్పటికీ మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి చెందిన వైద్యులు నాగేంద్ర ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యుల వివరాలను తీసుకొని కోవిడ్ ప్రోటోకాల్ ని సూచించి, తగిన చర్యలు చేపట్టినట్లుగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పేర్కొన్నారు.

సూపర్ సిక్స్ అమలు చేయలేక చేతులెత్తిసిన కూటమి సర్కార్

"వెన్నుపోటు దినం"పోస్టర్లను విడుదల- ఎమ్మెల్సీ పొన్నపురెడ్డి రామసుబ్బారెడ్డి

విశాలాంధ్ర - జమ్మలమడుగు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికారంలోనికి రావడం కోసం తెలుగుదేశం, జనసేన, బీజేపీలు ఇష్టారాజ్యంగా సూపర్ సిక్స్ హామిలు ఇచ్చి అమలు చేయలేక కూటమి ప్రభుత్వం చేతులు ఎత్తేసిందని ఎమ్మెల్సీ పొన్నపురెడ్డి రామసుబ్బారెడ్డి పేర్కొన్నారు. శనివారం జమ్మలమడుగు పట్టణంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులతో కలిసి వెన్నుపోటు పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూపర్ సిక్స్ పేరుతో పెట్టిన పథకాలతో ప్రజలకు లబ్ది చేకూరుస్తామని అసత్య ప్రచారం చేసి అధికారంలోనికి వచ్చారని,అధికారంలోనికి వచ్చిన తర్వాత కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయలేక ప్రజలకు వెన్నుపోటు పొడిచిందని ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి పేర్కొన్నారు.మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నవరత్నాల పేరుతో ప్రజలకు పథకాలు అందించారు అని గుర్తు చేశారు.ప్రజలకు మేలు చేయడం కోసం బటన్ నొక్కుతూ ప్రజలకు లబ్ది చేకూర్చారు అని అన్నారు.గతంలో బటన్ నొక్కే ముఖ్యమంత్రి అంటూ ప్రచారం చేశారు అని తెలిపారు. ప్రస్తుతం చంద్రబాబునాయుడు, పవన్ కల్యాన్, బీజేపీలు కలిసి కనీసం బటన్ నొక్కలేకపోయారన్నారు. ప్రజలకు ఆడబిడ్డ పథకం, నిరుద్యోగభృతి, రైతులకు 20వేలు ఇస్తామని చెప్పి ఇంత వరకు ఒక్కపైసా కూడ జమ చేయలేదన్నారు. సూపర్ సిక్స్ తోపాటు 143 హామిలను కూటమి ప్రభుత్వం ఇచ్చింది అని తెలిపారు.ఇప్పటి వరకు ఒక్కటి కూడ సక్రమంగా అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో జరిగిన మహానాడులో ఈ విషయం పూర్తిగా స్పష్టంగా కనబడుతుందన్నారు. ఎక్కడ కూడా కూటమి ప్రభుత్వం ఇచ్చినహామీల అమలు గురించి ఎక్కడ చెప్పలేదన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడం కోసం ప్రజల తరపున వైఎస్సార్సీపీ పోరాటం చేస్తుందన్నారు. అందులో భాగంగా ఈనెల 4వతేదిన వెన్నుపోటు దినంగా వైఎస్సార్సీపీ చేపట్టబోయే కార్యక్రమానికి కార్యకర్తలు, నాయకులు, ప్రజలు భారీగా తరలి వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్యామలమ్మా.. నీ జిత్తులమారి వేషాలు ఇక చాలు: టిడిపి

విశాలాంధ్ర-వేంపల్లి: వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి శ్యామలారెడ్డి రెండు రోజుల పాటు పులివెందుల ప్రాంతంలో పర్యటించింది. ఆమె కూటమి ప్రభుత్వంపై అనేక విమర్శలను గుప్పించింది. దీంతో టిడిపి నాయకులు ఒకింత ఆగ్రహించారు. స్థానిక టిడిపి కార్యాలయంలో శనివారం ఆ పార్టీ నాయకులు జిల్లా రైతు అధ్యక్షులు బాలస్వామిరెడ్డి ఎల్వీఆర్ భాస్కర్ రెడ్డి, గోటూరు నాగభూషణం, మాబు, షరీఫ్ , సి భాస్కర్, టిడిపి యూత్ వేణుగోపాల్ రెడ్డి, గంగాధర్ రెడ్డి, రాహుల్, శివలు శ్యామలారెడ్డి ఆరోపణలకు దీటైన సమాధానమిచ్చారు. వారు మాట్లాడుతూ శ్యామలమ్మ గతంలో వైసిపి అధికారంలో ఉంది కదా అప్పుడు చేసిన ఇప్పుడు విమర్శించడం చూస్తుంటే నీ అవగాహన రాహిత్యానికి నిదర్శనం అని అనిపిస్తుందన్నారు. ఎందుకంటే గత వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు పులివెందుల నియోజకవర్గం కూడా పట్టించుకోకుండా చివరింకంలో అంటే ఎలక్షన్ ముందర అభివృద్ధి పనుల పేరుతో వేంపల్లి టౌన్ను, అభివృద్ధి పేరుతో కకావికలం చేసిన ప్రభుత్వమే ఏదైనా ఉందంటే అది వైసిపినే ఇప్పుడు రోడ్ల పరిస్థితి గుంతల మయంగా ఉందంటే అది గత వైసిపి పాలన ప్రభుత్వానికి నిదర్శనం అంతేగాని నేటి ప్రభుత్వానికి ఎటువంటి సంబంధం లేదన్నారు. గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం ఏ ఒక్కనాడు అయినా రాష్ట్రంలోని ఏ ఒక్కచోటైనా రోడ్ల విస్తరణలో భాగం కానీ గుంతలమయమైన వాటిని తిరిగి వేస్తామని ఆలోచన లేకుండా ప్రజలకు నాలుగు పైసలు డబ్బులు వేస్తే చాలు అదే అభివృద్ధి అనుకొని రాష్ట్ర అభివృద్ధిని తుంగలో తొక్కడం వాస్తవమా కాదా అని ప్రశ్నించారు. నేడు మీరు పులివెందులకే వచ్చి రోడ్లమీద గుంతలు ఉన్నాయని అనడం అస్యాస్పదంగా ఉందన్నారు. ఎందుకంటే గత వైసిపి ప్రభుత్వం వైయస్ కుటుంబం జగన్మోహన్ రెడ్డి పులివెందుల నియోజకవర్గం ముఖ్యమంత్రి ఇప్పుడు ప్రస్తుత పులివెందుల నియోజకవర్గ ఎమ్మెల్యే వైయస్ జగన్మోహన్ రెడ్డి అనే వ్యక్తిని మర్చిపోయి మీరు మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికైనా నిజా నిజాలు తెలుసుకొని మీరు ఇలాంటి ఇలాంటి అవాస్తవాలు మాట్లాడడం తగదు వాస్తవాలు మాట్లాడితే బాగుంటుందని హితవు పలికారు. భవిష్యత్తు గురించి అభివృద్ధి గురించి రాష్ట్రవ్యాప్తంగా గతంలో ఉన్న రోడ్ల పరిస్థితులు ఇప్పుడున్న ఈ ప్రభుత్వంలో జరుగుతున్నటువంటి రోడ్ల పరిస్థితుల గురించి మీరు మాట్లాడితే ఎలా ఉందంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు. ఇప్పటికైనా మీరు పులివెందుల నియోజకవర్గంలో పర్యటించి రోడ్ల దుస్థితి గురించి ఎమ్మెల్యే జగన్మోహన్ రెడ్డికి వివరించాలని మనవిచేస్తున్నట్లు వారు వెల్లడించారు.

వెన్నుపోటు దినోత్సవాన్ని విజయవంతం చేయాలి:వైసిపి

విశాలాంధ్ర-రాయచోటి:వైఎస్ఆర్సిపి ప్రభుత్వ హయాంలో అమలు చేసిన పథకాలకు పేర్లు మార్చిన కూటమి ప్రభుత్వం వాటిని అమలు చేయకుండా ప్రజలకు వెన్నుపోటు పొడిచిందని అన్నమయ్య జిల్లా వైసీపీ పరిశీలకులు కడప మేయర్ కె.సురేష్ బాబు విమర్శించారు. శనివారం రాయచోటి లోని వైఎస్ఆర్ సిపి జిల్లా కార్యాల యంలో వెన్నుపోటు దినోత్సవం పోస్టర్ లను వైఎస్సార్సీపీ నేతలు జిల్లా అధ్యక్షుడు రాజంపేట ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి, కడప మేయర్ సురేష్ బాబు, తంబళ్లపల్లి ఎమ్మెల్యే ద్వారకనాథ్ రెడ్డి, మదనపల్లి ఇంచార్జ్ నిసార్ అహ్మద్ లు . ఈ సమావేశంలో వైఎస్ఆర్సిపి నాయకులు గాలివీటి వీరనాగిరెడ్డి కూడా పాల్గొన్నారు.

పీయూసీ ప్రవేశాలు

దరఖాస్తుల గడువు పొడిగింపు

విశాలాంధ్ర-వేంపల్లి: వేంపల్లె మండలం ఇడుపులపాయ ట్రిపుల్ఐటీలో పీయూసీ ప్రవేశాలకు స్వీకరించే దరఖాస్తుల గడువు పొడిగించినట్లు ఆర్జీయుకేటీ అడ్మిషన్ల కన్వీనర్ డాక్టర్ అమరేంద్రకుమార్ తెలిపారు. ఈ నెల 10 తేదీ సాయంత్రం ఐదు గంటల వరకు అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఆ మేరకు ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ నుంచి స్పష్టమైన ఆదేశాలు వచ్చాయన్నారు. దరఖాస్తు చేసుకోవాలనే అభ్యర్థులు సంబంధిత వెబ్‌సైట్ ద్వారా మరిన్ని వివరాలు తెలుసుకోవ చ్చన్నారు.తమ మార్కులు పెరిగిన విద్యార్థులు కూడా మళ్లీ దరఖాస్తు చేయవలసిన అవసరం లేదని, వారి సవరించిన మార్కులు నేరుగా ఎస్ఎస్సీ బోర్డు నుండి పొందబడతాయని తెలిపారు.

GOVERNMENT OF ANDHRA PRADESH
Municipal Administration Department
Badvel Municipality

Sl. No.	e-Procurement Notice	Name of Grant	Number of works	Estimate Contract value (in Lakhs)
1.	51 to 52/2025-26/E1	General Fund	02	20.24
2.	53 to 54/2025-26/E1	15th FCG	02	17.15
	TOTAL		**04**	**37.39**

Bid document download start Date & time	02.06.2025	05.00 PM
Bid document download End Date & time	09.06.2025	05.00 PM
Bid submission closing Date & time	09.06.2025	05.30 PM

All rights are reserved to the commissioner to cancel or reject the tenders without assigning any reasons and there of

Contact: Further details can be seen @e-procurement market place at https://www.tender.apeprocurement.gov.in contact: Deputy Executive Engineer (8179611207), Commissioner (9959555838)

Commissioner,
Badvel Municipality.

నేటి నుంచి రేషన్ షాప్‌ల వద్దనే రేషన్ పంపిణీ

ఎలాంటి ఇబ్బందులు లేకుండా రేషన్ పంపిణికి ఏర్పాట్లు

కార్డు నమోదైన షాపుకే వెళ్లక్కర్లేదు

వృద్ధులకు దివ్యాంగులకు ఇంటి వద్దకే రేషన్

విశాలాంధ్ర - ఖాజీపేట : నేటి నుంచి రేషన్ షాప్‌ల వద్దనే రేషన్ పంపిణీ చేసేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది. లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రేషన్ పంపిణి చేయడంతో పాటు లబ్ధిదారుడు కార్డు నమోదైన షాపునకే వెళ్లక్కర్లేదని, అదేవిధంగా వృద్ధులకు దివ్యాంగులకు ఇంటి వద్దకే రేషన్ అందించే ఏర్పాట్లు కూడా చేశారు. రేషన్‌దుకాణంలో సరుకు నిల్వలు, వాటి తూకాలు, డీలరు, రెవెన్యూ, తూనికలు కొలతల శాఖ, పౌరసరఫరాల శాఖ అధికారుల ఫోన్ నంబర్లు వివరాలు స్పష్టంగా కనిపించేలా బోర్డు ఏర్పాట్లు చేయిస్తున్నారు లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సరుకుల పంపిణీకి ఏర్పాటు చేయడంతో పాటు సాంకేతిక సమస్య తలెత్తినా లబ్ధిదారులను గంటల తరబడి కూర్చోబెట్టకుండా వెంటనే ఇచ్చే విధంగా తగు చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు. 15 రోజులు అందుబాటులో దుకాణాలు ప్రతినెలా 1 నుంచి 15లోపు ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 వరకు, తిరిగి సాయంత్రం 4 నుంచి 8 గంటల వరకు రేషన్ దుకాణాలు తెరిచే విధంగా డీలర్లకు ఆదేశాలు ఇచ్చినట్లు అధికారులు తెలిపారు. ఆ సమయంలో ఎప్పుడైనా రేషన్ తీసుకునే వీలుంటుందన్నారు. 60 ఏళ్ళ నిండిన వృద్ధులు, దివ్యాంగులైన కుటుంబాల వారికి ప్రతినెలా 5వ తేదీలోపు సరుకులు ఇళ్ల వద్దే అందించే బాధ్యత రేషన్ దుకాణదారులకే అప్పగించారు. ఆదివారాల్లో కూడా సరుకులు పంపిణీ చేయాలని ప్రతి డీలరు ఈ-పోస్, వేయింగ్ మెషీన్ల పనితీరును ముందుగానే పరిశీలించుకోవాలని డీలర్లకు సూచనలు ఇచ్చినట్లు అధికారులు తెలిపారు.

దివ్యాంగురాలిపై దాడి

విశాలాంధ్ర-యర్రగుంట్ల : జమ్మలమడుగు అసెంబ్లీ నియోజకవర్గ పరిధి ఓ మండలంలోని గ్రామంలో ఓ దివ్యాంగురాలిపై ఓ రాజకీయ పార్టీకి చెందిన వ్యక్తులు దాడి చేసిన ఘటన ఐదు రోజుల క్రితం చోటుచేసుకుంది. ఆలస్యంగా అందిన సమాచారం మేరకు బాధితురాలి కుటుంబ సభ్యులు సమీపంలోని పోలీసు స్టేషన్‌కు వెళ్లి దివ్యాంగురాలిపై జరిగిన దాడి ఘటనను వివరించినప్పటికీ అక్కడి పోలీసులు స్పందించలేదని సమాచారం. అలాగే బాధితురాలు ప్రభుత్వ ఆసుపత్రిలో చేరి అక్కడి పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఫలితం లేదని బాధిత కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు ఆ గ్రామస్తుల ద్వారా తెలిసింది. బాధితులు తమపై జరిగిన దౌర్జన్య కాండను స్థానిక ఎమ్మెల్యే సి.ఆదినారాయణరెడ్డి, టీడీపీ నియోజకవర్గ బాధ్యులు సి.భూపేష్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లాలని భావిస్తున్నట్లు తెలిసింది.

ఎన్టీఆర్ భరోసా ఫించన్లను అందజేసిన చైర్మెన్

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : నియోజకవర్గం పుల్లంపేట మండలంలోని పలు గ్రామపంచాయతీలలో శనివారం ఉదయం కడప కుడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మెన్ తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కారూపానందరెడ్డి ఫించన్ దారుల నివాసాల వద్దకు వెళ్ళి ఎన్టీఆర్ భరోసా ఫించన్లు అందజేసి వారిలో సంతోషాన్ని నింపారు. ఈ సందర్భంగా రూపానందరెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ అప్పుల్లో ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన మాటకు కట్టుబడి ఒకటో తారీఖుకు ముందే ఫించన్లు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రికే దక్కిందన్నారు. ఉదయాన్నే ఫించన్ల కోసం ఎదురు చూస్తున్న వారి ఆశలను నెరవేర్చామన్నారు. అర్హులైన వారికి అందరికీ ఫించన్ లు ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బత్తిన వేణుగోపాల్ రెడ్డి, సర్పంచ్ లు, వార్డు సభ్యులు, కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు చైర్మెన్ రూపానందరెడ్డి వెంట ఫించన్ లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఆరోగ్యంలో.. ఎదుగుదలలో.. తల్లి పాలే బిడ్డకు శ్రేష్టం

నేడు ప్రపంచ పాల దినోత్సవం

విశాలాంధ్ర-పులివెందుల: ఆరోగ్యంలోను ఎదుగుదలలోనూ తల్లి పాలే బిడ్డకు శ్రేష్టం.. ఈ క్రమంలోనే ఏటా తల్లిపాల విశిష్టత గురించి ఒక్కసారి అవలోహనం చేసుకుందాం. పాలు ఎముకల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. వ్యక్తుల వారి ఆహార అవసరాలను తీర్చుకోవడానికి సహాయపడుతుంది. ఆరోగ్యం, ఫిట్నెస్ లక్ష్యాలను చేరుకోవడంలో తోడ్పడుతుంది, ఆరోగ్యకరమైన బరువు నిర్వహణలో దోహదపడుతుంది. డయాబెటిస్ ప్రమాదాన్ని నియంత్రించడానికి ఉపయోగపడుతుంది. ఇది సంపూర్ణ సానుకూల శరీర ఆరోగ్యాన్ని, ముఖ్యంగా గుండె ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తుంది. ఇది అభిజ్ఞా క్షీణత ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా పోషకాహారం, ఆరోగ్యం ఆర్థిక స్థితిస్థాపకను మద్దతు ఇవ్వడం, ప్రపంచ పాల దినోత్సవం కేవలం ఒక వేడుక మాత్రమే కాదు – ఇది బిలియన్ల మందికి పోషణనిచ్చే కీలకమైన అంశం, అందుబాటులో ఉండే ఆహార వనరుగా పాలను హైలైట్ చేసే ఒక ఉద్యమం. ప్రపంచ పాల దినోత్సవం, స్థిరమైన వ్యవసాయం, ఆర్థిక అభివృద్ధి ప్రపంచ ఆరోగ్యంపై పాడి రంగం ప్రభావాన్ని గుర్తించి, విస్తరించడానికి దేశాలు, సంస్థలు, సంఘాలను ఏకం చేస్తుంది. ఈ రోజు పాలు పాల ఉత్పత్తుల ప్రాముఖ్యతను ప్రపంచవ్యాప్తంగా తెలియజేయడానికి, పాడి పరిశ్రమను ప్రోత్సహించడానికి పాలు అందించే పోషకాలను అవగాహన కల్పించడానికి కేటాయించబడింది. పాలు పిల్లల పెరుగుదల, అభివృద్ధికి అవసరమైన పోషకాలను అందిస్తాయి. ఇది ఎముకల ఆరోగ్యం, రోగనిరోధక శక్తిని పెంచుతుంది. రోజూ పాలు తాగడం మంచిదేనా అని ప్రజలు తరచుగా అడుగుతారు. బాగా, పాలు చాలా కాలంగా కాల్షియం ఇతర పోషకాలకు ముఖ్యమైన వనరుగా చూడబడుతున్నాయి, ముఖ్యంగా పిల్లలకు. కొంతమంది పరిశోధకులు చాలా మంది పిల్లలు,పెద్దలు దీనిని ఆరోగ్యకరమైన ఆహారంలో అవసరమైన భాగంగా చేసుకోవాలని గట్టిగా సూచిస్తున్నారు. అందువల్ల, అనేక పాఠశాలలు విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో పాలు కలిగిన పానీయాలను ప్రవేశపెట్టాయి. ఏదో ఒక సమయంలో, "పాలు" అనేది ఒక సంపూర్ణ ఆహారం అని మనమందరం విని ఉండాలి. మనమందరం ఏదో ఒక విధంగా పాలను చేర్చుకోవడం అవసరం, కానీ ఎక్కువగా దాని మొత్తం రూపంలో మన జీవితంలో మన రోజువారీ ఆహారంలో చేర్చుకోవాలి. వెన్న లేదా జున్ను వంటి అనేక రూపాల్లో పాలను మనం ఆస్వాదించాలి. ఐస్ క్రీం లేదా పెరుగుగా దీనిని ఆస్వాదించవచ్చు. మీరు ఆ రూపాన్ని ఎంచుకోవచ్చు కానీ ఖచ్చితంగా ప్రతిరోజూ దానిని చేర్చండి. ప్రపంచ ఆహారంగా పాలు ప్రాముఖ్యతను గుర్తించడానికి పాడి పరిశ్రమను జరుపుకోవడానికి ఐక్యరాజ్యసమితి ఆహార వ్యవసాయ సంస్థ 2001 సంవత్సరంలో మొదటిసారిగా ప్రపంచ పాల దినోత్సవాన్ని ప్రవేశపెట్టింది. అప్పటి నుండి ప్రతి సంవత్సరం జూన్ 1న ప్రపంచ పాల దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. వారి రోజువారీ ఆహారంలో పాలు ప్రాముఖ్యత గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి ఇది ఉపయోగపడుతుంది. ప్రపంచం స్థాపించబడినప్పటి నుండి ప్రపంచ పాల దినోత్సవాన్ని పాటిస్తోంది. ఈ ప్రత్యేక దినోత్సవం వెనుక ఉన్న ఆలోచన ఏమిటంటే, ప్రతి ఒక్కరూ పాలు పాముఖ్యతను తెలుసుకోవడం దానిని ప్రపంచ ఆహారంగా గుర్తించడం, పాడి పరిశ్రమ,పాడి వ్యవసాయాన్ని ప్రోత్సహించడం. పాలలో విలువైన పోషకాలు ఉంటాయి. అనేక రకాల ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి కాబట్టి, ప్రపంచ పాల దినోత్సవం ప్రపంచ ఆహారంగా పాల ప్రాముఖ్యత లక్షణాలను గుర్తిస్తుంది, ఈ కార్యక్రమం ప్రజలకు ఆహారం అందించడంలో పాడి పరిశ్రమ ఉత్సాహభరితమైన అంకితభావాన్ని గౌరవిస్తుంది. అందుకే మనం పాల దినోత్సవాన్ని జరుపుకుంటాం..

ఆజాం భాషను అభినందించిన మంత్రి

విశాలాంధ్ర-రామాపురం: ఈనెల 27. 28. 29 తేదీన కడపలో జరిగిన మహానాడు కార్యక్రమానికి వెళ్లే టిడిపి నాయకులు కార్యకర్తలకు గువ్వల చెరువు వద్ద ఏర్పాటుచేసిన భోజన వసతి కార్యక్రమాన్ని సక్సెస్ అయినందుకు గువ్వల చెరువు టిడిపి నాయకులు అజమ్ భాషను రాష్ట్ర రవాణా మరియు యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా మండలం లోని గువ్వల చెరువు వద్ద శనివారం ఆయన నాయకులు కార్యకర్తలతో మాట్లాడుతూ గత పది రోజులుగా కష్టపడి పనులు చేసి బాగా సక్సెస్ చేసినందుకు గువ్వలచెరువు మైనార్టీ నాయకుడు అజాం భాషను అభినందించాడు. గువ్వల చెరువు వద్ద భోజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం వల్ల గువ్వలచెరువుకు మంచి గుర్తింపు వచ్చిందని ఆయన అన్నారురెండు జిల్లాల నుంచి మహానాడుకు బస్సు లలో కార్లు ఇతర వాహనాలలో వచ్చిన నాయకులు కార్యకర్తలకు భారీగా స్థల సేకరణ సేకరణ ఏర్పాటు చేయడం వల్ల ఆయన టీడీపీ నాయకులను కార్యకర్తలను అభినందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు హరిప్రసాద్ పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ తప్పనిసరి

విశాలాంధ్ర - రామాపురం : ఉద్యోగంలో చేరిన ప్రతి వ్యక్తికి ఉద్యోగ విరమణ తప్పనిసరిఅని తాసిల్దార్ రామాంజనేయులు అన్నారు మండలంలోని రాచపల్లి రెవిన్యూ విలేజ్ అధికారి వెంకట సుబ్బారెడ్డి శనివారం ఉద్యోగ విరమణ చేశారు సందర్భంగా స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో వెంకటసుబ్బారెడ్డి దంపతులను తాసిల్దార్ రామాంజనేయులు గ్రామ టిడిపి నాయకులు శాలువాలతో సన్మానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో పేదలు ధనికులు రాజకీయ నాయకులు అని బేధం లేకుండా ప్రతి ఒక్కరికి తన పరిధిలోని పనులను చేసి గ్రామస్తుల మనలను పొందాలని అన్నారు వెంకటసుబ్బారెడ్డి శేష జీవితం ఆయురారోగ్యాలతో గడపాలని వారు ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది రాచపల్లి ప్రజలు పాల్గొన్నారు

'వెన్నుపోటు దినం' పోస్టర్‌ను ఆవిష్కరించిన వైసీపీ నాయకులు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో ఓటు వేసిన ప్రజలకు వెన్నుపోటు పొడిచారని అధికారంలోకి వచ్చిన తరువాత ఒక్క హామీనీ పూర్తిగా అమలు చేయలేదనీ వైయస్సార్సీపీ జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథ్ రెడ్డి, మాజీ ఉపముఖ్యమంత్రి అంజాద్ బాషా, బద్వేల్ ఎమ్మెల్యే సుధమ్మ లు అన్నారు. శనివారం నగరంలోని వైసిపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మోసపూరిత వాగ్దానాలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చారనీ తెలిపారు. చంద్రబాబు మోసాలను ఎండగడుతూ జూన్ 4న 'వెన్నుపోటు దినం' పేరుతో నిరసన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పులి సునీల్ కుమార్ , షఫీ ,అధినిమయపల్లి శంకర్ రెడ్డి ,యానదయ్య, వెంకటేశ్వర్లు, దాసరి శివ, షఫీ, వినోద్, పాల్గొన్నారు.

అగ్రకుల దౌర్జన్య కారులపై

ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలి

విశాలాంధ్ర-రాయచోటి: దళితులపై దౌర్జన్యాలకు పాల్పడుతున్న అగ్రకులాలపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలని దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి మండెం సుధీర్ కుమార్ డిమాండ్ చేశారు. రాయచోటిలోని స్థానిక సిపిఐ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ గాలివీడు మండలం చీమలచెరువు పల్లె పంచాయతీ, కడపవాండ్ల పల్లెకు చెందిన ధారా వెంకటరమణకు ఉన్న సర్వేనెంబర్ 972/3లో 3 ఎకరాల 16 సెంట్లు విస్తీర్ణం గల భూమిలో మామిడి తోటను పెంచుకోవడం జరిగింది. పక్కనే ఉన్న ప్రభుత్వ భూమిలో కూడా 30 సంవత్సరాలుగా సాగులో ఉంటున్నారని తెలిపారు. అదే గ్రామానికి చెందిన పుల్లారెడ్డిగారి సుబ్బారెడ్డి దళితులు సాగు చేసుకుని ఉన్న భూమిని ఆక్రమించుకోవడానికి కుట్రపన్ని అక్రమంగా బోరు వేయడం జరిగిందని తెలిపారు. జిల్లా కలెక్టర్ స్పందించి దళితుల సాగులో ఉన్న భూమిని దళితులకే అప్ప చెప్పే విధంగా తగిన చర్యలు తీసుకొని, సుబ్బారెడ్డి పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయించి దళిత కుటుంబానికి రక్షణ కల్పించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దళిత దళితులు ధారా వెంకటరమణ కమల్ల రాసయ్య లతో పాటు దళిత హక్కుల పోరాట సమితి నేతలు హరి, వీరభద్ర, సుధాకర్ పాల్గొన్నారు.

తల్లిదండ్రులు దైవసమానులు

నేడు ప్రపంచ తల్లిదండ్రుల దినోత్సవం

విశాలాంధ్ర–తొండూరు: తల్లిదండ్రులు గురువు దైవంతో సమానమంటారు. తల్లిదండ్రులను గౌరవించడం మన సంప్రదాయం. బిడ్డల పెంపకంలో తల్లిదండ్రులు ప్రత్యేకత పాటిస్తారు. కష్టాలు కన్నీళ్లు దిగమింగుకుంటూ బిడ్డలను కంటికి రెప్పలా కాపాడుకోవడంతో ప్రత్యేక చొరవ చూపిస్తారు. అటువంటి తల్లిదండ్రులను గౌరవించేందుకు ఏటా జూన్ ఒకటో తేదీన తల్లిదండ్రుల దినోత్సవం జరుపుకుంటున్నాము. తల్లిదండ్రులు తమ జీవితాన్ని పిల్లల అభివృద్ధికి అంకితం చేస్తారు. ఈ రోజు వారు చేసిన త్యాగాలను గుర్తు చేసుకోవడం, గౌరవించడం బిడ్డల బాధ్యత. పిల్లలు తమ తల్లిదండ్రులకు శుభాకాంక్షలు చెబుతారు. బహుమతులు ఇవ్వడం, ప్రత్యేక భోజనాలు ఏర్పాటు చేయడం, అభినందనల కార్డులు ఇవ్వడం వంటివి చేస్తారు. పాఠశాలలు, సంస్థలు తల్లిదండ్రులకు ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తుంటాయి. 'తల్లిదండ్రుల ప్రేమ శాశ్వతమైనది. వారు చూపే ఆప్యాయత, మార్గదర్శనం మన జీవితానికి దిక్సూచి లాంటిది. వారి ఆశీర్వాదంతోనే మనం ఎదుగుదాం. తల్లిదండ్రులను గౌరవిద్దాం.. వారి శేష జీవితాలు హాయిగా సుఖవంతంగా సాగిపోవాలని ఆశీర్వదిద్దాం.

మహానాడు మాటున..

రెచ్చిపోయిన పేకాట జూదం

విశాలాంధ్ర–యర్రగుంట్ల : గత నెలలో జరిగిన తెలుగుదేశం పార్టీ మహానాడు సందర్భంగా పోలీసు యంత్రాంగం యావత్తు బందోబస్తు విధులలో నిమగ్నమై ఉన్న నేపథ్యంలో జమ్మలమడుగు నియోజకవర్గంలోని ఓ మండలంలో పేకాట జూదం పెద్ద ఎత్తున కొనసాగినట్లు సమాచారం. సహజంగానే ఇటీవలి కాలంలో అడపాదడపా కొంత మంది నిర్వాహకులు జూద కేంద్రాలను కొనసాగిస్తున్న సంగతి తెలిసిందే. నియోజకవర్గంలోని ఓ పట్టణానికి చెందిన ఓ వ్యక్తి సదరు మండలంలోని గుట్ట ప్రాంతాలు, బంజరు, పోరంబోకు భూముల్లోని కంపచెట్లను వేదికగా చేసుకొని ఉదయం వేళ సింగిల్ కోసు ఆటను కొనసాగించగా సదరు మండలంలోని ఓ గ్రామానికి చెందిన మరో ఇద్దరు సాయంకాలం వేళల్లో జూదాన్ని నిర్వహించినట్లు తెలుస్తోంది. ఇలా నిర్వాహకులు సమయాన్ని పంచుకొని సింగిల్‌కోస్ ఆటను కొనసాగించినట్లు సమాచారం. వీరు గత పది రోజులుగా ఈ వ్యవహారంలో నిమగ్నమైనట్లు తెలుస్తోంది. పోలీసు యంత్రాంగం విధులలో తలమునకలై ఉన్న కారణంగా జూద కేంద్రాల నిర్వాహకుల ఆటలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయని పలువురు అభిప్రాయపడుతున్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

విశాలాంధ్ర – రామాపురం : గాలివీడు మండలం నూలివీడు గ్రామం ఆవుల రెడ్డిగారిపల్లె దేరంగుల రామకృష్ణ జ్ఞాపకార్థంగా ఆయన భార్య దేరంగుల సుజాత, కుమార్తె దేరంగుల చైత్రశ్రీ ఆర్థిక సహాయంతో రామాపురం మండలం బండపల్లి పంచాయతీ పరిధిలోని ప్రేమాలయం వృద్ధాశ్రమంలో శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని లయన్ పి శివారెడ్డి తెలిపారు. అనంతరం దాతలు దేరంగుల సుజాత,దేరంగుల చైత్ర శ్రీ మాట్లాడుతూ ఈ రోజు దేరంగుల రామకృష్ణ జ్ఞాపకార్థంగా వారి ఆత్మకు శాంతి కలగాలని మా వంతుగా ప్రజలకు ఉపయోగ పడే సేవ చేయాలనే ఉద్దేశముతోనే ప్రేమాలయం వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు.రాబోయే రోజులలో ప్రజలకు ఉపయోగపడే మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి మా వంతు సహాయ సహకారాలు అందజేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో దాత కుటుంబ సభ్యులు మరియు ఆశ్రమం సిబ్బంది పాల్గొన్నారు.

అంజుమన్ అహలే ఇస్లాం నూతన కమిటి ఎన్నిక

విశాలాంధ్ర–ప్రొద్దుటూరు: అంజుమన్ అహలే ఇస్లాం నూతన కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మాజీ మున్సిపల్ చైర్మెన్ వీ.ఎస్ ముక్తియార్ సమక్షంలో ఈ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అంజుమన్ అహలే ఇస్లాం కమిటి వైస్ ప్రెసిడెంట్ మరియు వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బొల్లవరం బాష అలాగే మరో వైస్ ప్రెసిడెంట్‌గా జె.మహమ్మద్, సెక్రటరీగా ఇలియాస్ ఖురేషి, జాయింట్ సెక్రటరీలుగా బాబా బాష, పూల నజీర్, ట్రెజరర్‌గా ఖాదర్‌వల్లిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మెన్ వీ.ఎస్ ముక్తియార్ మాట్లాడుతూ అంజుమన్ అహలే ఇస్లాం కమిటీని పారదర్శకంగా ఎన్నుకోవడం జరుగుతోందన్నారు. 110 సంవత్సరాల చరిత్ర గల అంజుమన్ కమిటీలో పనిచేసే వారికి, ముస్లింల అభివృద్ధికి పాటుపడేవారిని ఎన్నుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో లాయర్ జిలానీ బాష, దాదాపీర్ తదితరులు పాల్గొన్నారు.

పిచ్చమ్మ ఇంటి కూల్చిన వారిని కఠినంగా శిక్షించాలి

నిందితులకు అండగా నిలిచిన రిమ్స్ సీఐ, ఎస్సైలను సస్పెండ్ చేయాలి - జిల్లా ఎస్పీని విన్నవించిన సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర

విశాలాంధ్ర–కడప రూరల్ : కడప శివానందపురం ఎస్సీ కాలనీలో వృద్ధురాలు పిచ్చమ్మపై దాడి చేసి ఇంటిని జేసీబీతో కూల్చిన వారిపై నాన్ బెయిలబుల్ క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని, రిమ్స్ సీఐ సీతారామి రెడ్డి,ఎస్ఐ సుభాష్ చంద్రబోస్‌లను సస్పెండ్ చేయాలని జిల్లా కార్యదర్శి గాలి చంద్ర డిమాండ్ చేశారు. శనివారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ జి. అశోక్ కుమార్ కు సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర, నగర కార్యదర్శి యన్ వెంకట శివ, ఆర్ సి పి నేత ప్రసాద్, సిపిఐ నగర నాయకులు మద్దిలేటి, మల్లికార్జున, భాగ్యలక్ష్మి, పిచ్చమ్మ కుమారుడు వెంకటసుబ్బయ్య లు వినతి పత్రం సమర్పించారు. పిచ్చమ్మకు న్యాయం చేయాలని అఖిలపక్షం నేతృత్వంలో కలెక్టరేట్ వద్ద ధర్నా చేపట్టామని, కడప తాహసిల్దార్ విచారించి ఆ స్థలం పిచ్చమ్మదే అని నిర్ధారించారని,బాలగురువయ్య ఫేక్ డాక్యుమెంట్ క్రియేట్ చేసుకొని ఇంటిని కూల్చివేయడం సరికాదనీ నివేదిక ఇచ్చారన్నారు. 25 న రాత్రి పోలీస్ స్టేషన్లో ఎఫ్ ఐ ఆర్ నెం.113/2025లో కేవలం బెయిలబుల్ సెక్షన్లు మాత్రమే నమోదు చేసి మరో మారు నిందితులకు అండగా రిమ్స్ సీఐ,ఎస్ఐ లు అండగా నిలబడటం దుర్మార్గకరమన్నారు. నిందితులందరిపై ఫోర్జరీ, రాబరీ, డెకాయిట్, ఆస్తి సంబంధిత కఠిన నేరాల నాన్ బెయిలబుల్ సెక్షన్లతో కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలన్నారు. నిందితులందరిపై ఫోర్జరీ, రాబరీ, డెకాయిట్, ఆస్తి సంబంధిత కఠిన నేరాల నాన్ బెయిలబుల్ సెక్షన్లతో కేసు నమోదు చేసి బాల గురువయ్య, బాలచంద్ర, బాలకుమార్, బాలుడు, మురళి, ఓబులేసు, ఓబులపతి, లక్ష్మీదేవి, బాలశివమ్మ, భారతి తదితరులను కఠినంగా శిక్షించాలన్నారు. ఈ అమానుష ఘటన లో ప్రత్యక్షంగా భాగస్వామ్యమైన టాటా ఏసీ లగేజ్ ఆటో , జెసిబి లను సీజ్ చేసి వీటి డ్రైవర్లను, యజమానులను కఠినంగా శిక్షించాలన్నారు.

విద్యార్థులకు యోగాపై శిక్షణ

విశాలాంధ్ర–ప్రొద్దుటూరు: స్థానిక రామేశ్వరం బాలబాలికల గ్రంథాలయం ఆధ్వర్యంలో వసంతపేట మున్సిపల్ హైస్కూల్ నందు నిర్వహించిన సమ్మర్ క్యాంప్‌లో శనివారం ముఖ్య అతిథు లుగా వసంతపేట మున్సిపల్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు సుజాతమ్మ, రాయలసీమ జూనియర్ కాలేజి లైబ్రేరియన్ యన్.గంగాధర్ రెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ప్రధానోపాధ్యాయురాలు సుజాతమ్మ విద్యార్థులకు యోగా శిక్షణ ఇచ్చారు. అనంతరం ఆమె మాట్లాడుతూ విద్యార్థులు యోగా చేయడం వల్ల శరీర సౌష్టవం, చురుకుదనం, మంచి జ్ఞాపకశక్తి కలుగుతుందన్నారు. లైబ్రేరియన్ గంగాధర్ రెడ్డి విద్యార్థులతో జిరాఫీ చెస్, కథలను, పాటలను చెప్పించారు. జిరాఫీ చెస్ ఆటలో మెలకు వల ను వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిరాఫీ చెస్ కోచ్ లు నాగా ర్జున, అరవింద్‌లు, గ్రంథాలయ రికార్డు అసిస్టెంట్ ఇబ్రహీం సాహెబ్, హైస్కూల్ సిబ్బంది రెహ్మాన్ ఖాన్, శారద, విద్యార్థులు పాల్గొన్నారు.

సీపీఐ మహాసభలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర–కొండాపురం: సీపీఐ జమ్మలమడుగు నియోజకవర్గం 6వ మహాసభలను జూన్ 4వ తేదిన ఘనంగా నిర్వహిం చడం జరుగుతుందని సీపీఐ నియోజకవర్గం కార్యదర్శి ఎం.వి సుబ్బారెడ్డి పేర్కొన్నారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో సీపీఐ మండల కార్యదర్శి మనోహర్ బాబుతో కలిసి మహాసభలకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సమావేశంలో మొదటగా పార్టీ కార్యాలయం నుండి ర్యాలీతో ప్రారంభమై, శివసాయి గ్లోబల్ స్కూల్ నందు సభ నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. నియోజకవర్గం సమస్యల పరిష్కారం కోసం నిత్యం పోరాటాలు చేస్తూ వాటి పరిష్కారం కోసం ఎప్పటికప్పుడు అధికారులకు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ సమావేశంనకు సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్రతో పాటు పలువురు జిల్లా నాయకులు పాల్గొంటారు. కావున ఈ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల కార్యదర్శి సుబ్బారావు, మండల ప్రధాన కార్యదర్శి పి.వెంకటరమణ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

చైర్‌పర్సన్ అధ్యక్షతన అత్యవసర సమావేశం

10శాతం లోబడి ఉన్న టెండర్లను రద్దు చేసిన కౌన్సిల్

విశాలాంధ్ర–ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు మున్సిపల్ అత్యవసర సమావేశం మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లె లక్ష్మీదేవి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్‌చైర్మెన్లు సీఏస్ ఖాజా, బంగారు రెడ్డిలు మాట్లాడుతూ పెద్దయన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి సూచనలు, ఆదేశాల మేరకు పురపాలక సంఘం ఆర్థికాభివృద్ధి కోసం 10శాతం లోబడి ఉన్న టెండర్లను రద్దు పరచాలని సభలో సూచించారు. ఇందుకు మున్సిపల్ చైర్‌పర్సన్ 10శాతం లోబడి ఉన్న టెండర్లను రద్దు చేసి మిగిలిన అంశాలను ఆమోదం తెలిపారు.

తెదేపా పార్టీ బలం బలగం కార్యకర్తలే

తెలుగుదేశం పార్టీ రాజంపేట ఇంచార్జ్ చమర్తి

విశాలాంధ్ర – సుండుపల్లె : తెదేపా పార్టీ గుండెచప్పుడు కార్యకర్తలే, మాటల చెప్పే పార్టీ కాదు తెలుగుదేశం పార్టీ అంటే నిబద్ధతతో చేతల్లో పనులు చేసే ప్రభుత్వం అని, పార్టీలో వర్గా విభేదాలు లేకుండా సమన్వయంతో అందరినీ కలుపుకొని ముందుకెళ్తామన్నారు. తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు కు అండగా ఉంటామని తెలుగుదేశం పార్టీ రాజంపేట ఇంచార్జ్, పార్లమెంటు అధ్యక్షులు చామర్తి జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు. శనివారం తెలుగుదేశం పార్టీ కార్యక్ర మంలో మండల అధ్యక్షుడు కళ్లే రెడ్డప్ప ఆధ్వర్యంలో మాట్లాడుతూ కడపలో జరిగిన మహానాడును ప్రతి ఒక్కరూ ప్రతిష్టాత్మకంగా తీసుకొని ముఖ్యంగా తెలుగు తమ్ముళ్లు,మండల అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జిలు, గ్రామ కమిటీ అధ్యక్షులు, బూత్ కన్వీనర్లు ప్రతి ఒక్కరూ విజయవంతం చేసినందుకు వారికి శిరస్సు వంచి ధన్యవాదాలు తెలిపారు.పార్టీలో మొదటినుండి కష్టపడిన ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా చూస్తామని వలస నాయకులకు భయపడవద్దు, ఎవరైనా పెత్తనం చలాయించాలని చూస్తే మీరే సూటిగా ప్రశ్నించండి మీకు అండగా నేనుంటా, గత వైసిపి పాలనలో అనేక భూవాగ్రాములు రాజంపేట ఎమ్మెల్యే ప్రభుత్వ భూములను కా జేసిన తీరు సాక్షాత్తు వెంకటేశ్వర స్వామి నీ ఊరు పోయాడని, మూడు నామాలు కుచ్చుటోపి పెట్టాడని, అంతటో ఊరుకోక స్వామి పేరిట రాయించి, మా భూమిలో టీటీడీ కళ్యాణ మండపం ప్రభుత్వ సొమ్ముతో కట్టడం ఆ మొత్తం భూమిని మళ్లీ తిరిగి వారి సతీమణి పేరిట 5 ఎకరాల మేరా రాయించడం, తిరిగి కలెక్టర్లకే స్పందించకపోవడంతో ప్రభుత్వ భూమిగా ఆన్లైన్లో చూపిస్తుందని ఉదాహరణగా చెప్పుకొచ్చారు,గత వైసీపీ ప్రభుత్వం జరిగిన భూ ఆక్రమణలను వెలికి తీసి పేద ప్రజలకు న్యాయం చేస్తామన్నారు, ఈ మహానాడుతో రాజంపేట పైన ఒక మంచి అభిప్రాయం అధినాయకుడి దగ్గర ఏర్పడిందని అతి తొందరలో అన్నమయ్య ప్రాజెక్టు పునః నిర్మాణం చేపడతారని హామీ రావడం సంతోషమన్నారు, ఝరికోన ప్రాజెక్ట్ కాలువలు నియోజకవర్గ సమస్యలన్నీ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఒకటొకటిగా అన్నీ నెరవేర్చుకుంటామని కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. మహానాడు జరిగిన మూడు రోజులపాటు ఇద్దరు వైసీపీ నాయకులు వర్షం పడి మహానాడు జరగకుండా గుళ్లల్లో ప్రార్థనలు చేశారని ప్రకృతికి కూడా తెలుసని రాష్ట్ర మొత్తం వర్షాలతో తడిసి ముద్దవుతుంటే కడపలో మాత్రం మూడు రోజులపాటు మహానాడు విజయోత్సవం కోసం ప్రకృతి సహకరించిందని గుర్తు చేశారు. గ్రామాలలో ఏవైనా సమస్యలు ఉంటే మండల నాయకత్వానికి తెలియజేయండి లేదంటే నియోజకవర్గ నాయకులు జిల్లా నాయకులు అప్పటికి కాలేదంటే రాష్ట్ర నాయకులు నారా లోకేష్ దృష్టికి తీసుకువెళ్లేనా సమస్యలను పరిష్కరం చుకునే దిశగా ప్రతి ఒక్కరు సమిష్టిగా పనిచేసే పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. అనంతరం వినాయక నగర్ లో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మండలా ఆర్గనైజింగ్ సెక్రటరీ, శివరాం నాయుడు మండ ల ప్రధాన కార్యదర్శి ప్రసాద్ రాజు ఎస్సీ నాయకులు చంద్రమౌళి బీసీ నాయకులు వెల్లాల రమణ ఐటీడీపీ చాంపియన్ ఎల్వి రమణ,బాలయ్య, మాజీ ఎంపిటిసి మోహన్ బాబు నాయుడు,కిరణ్ కుమార్ నాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వాటర్‌ప్లాంటు ప్రారంభం

విశాలాంధ్ర-వేంపల్లి: వేంపల్లి పంచాయతీ పరిధిలోని గండి రోడ్డు నందు నూతనంగా ఏర్పాటు చేసిన ప్రణవ్ డ్రింకింగ్ వాటర్ ప్లాంట్‌ను శనివారం సర్పంచు ఆర్ శ్రీనివాసులు ప్రారంభించారు. ప్రజలకు సురక్షిత మంచినీటిని అందించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో వైసిపి జిల్లా యువజన విభాగ కార్యదర్శి ఆది కాసిరెడ్డి,సునీల్,. దివాకర్‌రెడ్డి, బ్రాహ్మ, భూషణ్ , నాగేష్ ,దివాకర్,శ్రీను పాల్గొన్నారు

ముగిసిన మాతమ్మ తల్లి తిరుణాల

విశాలాంధ్ర- సుండుపల్లె: మండల పరిధిలోని పెద్ద మాదిగ పల్లెలో వెలసి ఉన్న మాతమ్మ తల్లి తిరుణాల ఉత్సవాలు గురువారం ఉదయం నుండి ఘనంగా ప్రారంభమయ్యాయి . ఈ సందర్భంగా అమ్మవారికి భక్తులు ఉదయాన్నే ప్రత్యేక పూలు, పట్టు వస్త్రాలు మరియు బంగారు ఆభరణాలతో అలంకరించి అభిషేకములు మరియు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గావు పట్టుట, పుట్ట బంగారు తెచ్చి పూజించడంతోపాటు పొంగు పాలు తెచ్చి పొంగ పెట్టడం, సిద్దులకు ఒక్కపొద్దు వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు . రాత్రి డప్పు వాయిద్యాలతో కోలాటాలతో బాణసంచా కాలుస్తూ రంగురంగుల విద్యుత్ దీపాలంకరణతో ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసేందుకు చాందిని బండ్లు ఏర్పాటు చేశారు.

ఘనంగా అహల్యాబాయ్ హెూల్కర్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-వాల్మీకిపురం: అహల్యబాయి హెూల్కర్ 250వ జయంతిని పురస్కరించుకొని వాల్మీకిపురం మండల బిజెపి అధ్యక్షుడు జాకీర్ హుస్సేన్ ఆధ్వర్యంలో స్థానిక టైలరింగ్ శిక్షణ కేంద్రంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. అహల్యాబాయ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులులు విష్ణు చైతన్య, మారుతీ రెడ్డి, బిజెపి నాయకులు సోషియల్ మీడియా కన్వీనర్ రెడ్డి శేఖర్ నాయకులు,అంజి, రెడ్డి శేఖర్ తదితర మహిళలు పాల్గొన్నారు.

తంబళ్లపల్లి అభివృద్ధే నా ధ్యేయం

టిడిపి ఇన్చార్జి జయ చంద్రారెడ్డి

విశాలాంధ్ర-బి. కొత్తకోట: తంబళ్లపల్లె నియోజకవర్గం అభివృద్ధేనా ధ్యేయమని నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి దాసరిపల్లి జయచంద్ర రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమం శనివారం మండలంలోని గౌళ్ళపల్లి పంచాయతీ చీకిచెట్టిపల్లిలో వృద్ధులకి పెన్షన్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు మా అధినాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నియోజకవర్గం అభివృద్ధి గురించి వివరించానన్నారు ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి తంబళ్లపల్లి నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తామని తెలిపారు అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బాయి గడ్డ శివరామి రెడ్డి దాదంలోకనాథ్ రెడ్డి బయ్యా రెడ్డి జగన్మోహన్ రెడ్డి నరేంద్ర రెడ్డి శేఖర్ ఆనంద రెడ్డి రామచంద్ర ఫారుక్ రామచంద్రారెడ్డి భాస్కర్ రెడ్డి నాగరాజు ఎంపీడీవో కృష్ణవేణి సెక్రటరీ ఈశ్వర్ రెడ్డి అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

పొగాకును దూరం చేద్దాం ఆరోగ్యాన్ని పరిరక్షించుకుందాం

విశాలాంధ్ర-వాల్మీకిపురం: పొగాకును దూరం చేయడం ద్వారా ఆరోగ్యాన్ని పరిరక్షించ ుకుందామని ప్రభుత్వాసుపత్రి వైద్యాధికారి సోని అన్నారు. ప్రపంచ పొగాకు. వ్యతిరేఖ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో పొగాకు వాడకానికి వ్యతిరేఖంగా అవగాహన సదస్సు నిర్వహించారు. అంతకు మునుపు పట్టణంలో పొగాకు వాడకానికి వ్యతిరేఖంగా వైద్యసిబ్బంది ర్యాలీ నిర్వహించారు. అంతకు మునుపు సమావేశాన్ని ఉద్దేశించి వైద్యాధికారులు మహమ్మద్ రఫీ, నాగిరెడ్డి తదితరులు మాట్లాడుతూ పొగాకు వాడకం వల్ల వచ్చే అనార్థాలు కలిగే సమస్యల గురించి సమావేశానికి వివరించారు. ముఖ్యంగా యువత ఇలాంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు ఈ కార్యక్రమంలో వైద్యులు శివాని, ఆశీఫ్, సిబ్బంది కృష్ణ గోవిందమ్మ, వైద్యసిబ్బంది, అశాపర్వర్లు తదితరులు పాల్గొన్నారు.

కృష్ణమూర్తి సేవలు అభినందనీయం

విశాలాంధ్ర-వాల్మీకిపురం:అధ్యాపకుడిగా, సంఘ సేవకుడిగా, మానవతా సంస్థ సభ్యుడిగా కృష్ణమూర్తి మూడు దశాబ్దాలుగా ప్రజలకు అందిస్తున్న సేవలు అభినందనీయమని, ఆ సేవలు వెలకట్ట లేనివని తెదేపా రాష్ట్ర కురబ కార్పొరేషన్ డైరెక్టర్ వల్లిగట్ల వెంకట్రమణ అన్నారు స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో ఇన్చార్జి ప్రిన్సిపాల్గా పని చేస్తున్న కృష్ణమూర్తి పదవీ విరమణ సందర్భగా శనివారం వీడ్కోలు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తెదేపా మండల పార్టీ అధ్యక్షుడు మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ కృష్ణమూర్తి ఎంతో నిబద్ధతతో పని చేశారని, నిరుపేద విద్యార్థులకు సహాయ సహకారాలు అందిస్తూనే ఆధ్యాత్మికుగా, సేవాపరంగా, సంఘ సేవకుడిగా ఆయన అందించిన సేవలు నిరుపమానమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, మాజీ సర్పంచి రాజేంద్రచారి, తెదేపా నాయకులు పీవీ, నారాయణ, గాంధీపేట రమణ, మురళి, నారాయణరెడ్డి, కోసూరి రమేష్ రామకృష్ణ ప్రభుచరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నాడు.

సచివాలయాలపై చిన్నచూపు ఎందుకు..?

8 నెలలుగా అద్దె చెల్లించక పోవడంపై నిలదీసిన కౌన్సిలర్ ఖాజా

- అభివృద్ధి పనుల్లో వివక్షను నిరసిస్తూ వాకౌట్ చేసిన కౌన్సిలర్ రాజేష్ రసాభాసా గా కౌన్సిల్ సమావేశం

విశాలాంధ్ర- మదనపల్లె : ప్రజలకు ఇంటి వద్దే సేవలు అందించేందుకు ప్రవేశపెట్టిన సచివాలయ వ్యవస్థను నిర్వీర్యం చేసేందుకు కుట్రలు జరుగుతున్నాయని 19వ వార్డు కౌన్సిలర్ ఖాజా ఆరోపించారు. అందుకు నిదర్శనమే ఎనిమిది నెలలుగా సచివాలయ భవనాలకు అద్దె చెల్లించకపోవడమని కౌన్సిల్ సమావేశంలో నిలదీశారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయం నందు చైర్ పర్సన్ మనూజ రెడ్డి అధ్యక్షతన సాధారణ కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పలువురు కౌన్సిలర్లు తమ వార్డులో జరుగుతున్న వివక్షపై గళం విప్పారు. ముందుగా 6వ వార్డు కౌన్సిలర్ రాజేష్ మాట్లాడుతూ తమ ప్రాంతంలో అభివృద్ధి పనులు చేపట్టడంలో వివక్ష జరుగుతోందని తద్వారా తమను ఎన్నుకున్న ప్రజలకు న్యాయం చేయలేక పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందుకు నిరసనగా తాను సభ నుంచి వాకౌట్ చేస్తున్నట్లు చెప్పి వెళ్లిపోయారు. అనంతరం 33వ వార్డు కౌన్సిలర్ రమణ మాట్లాడుతూ తమ వార్డులో ఇంతవరకు ఒక్క అభివృద్ధి పని కూడా జరగలేదని నిలదీశారు. ఎందుకు సమాధానంగా కమిషనర్ ప్రమీల మాట్లాడుతూ ఇటీవల జరిగిన కొన్ని కాంట్రాక్టు వర్కులకు బిల్లులు పెండింగ్లో ఉండడంతో మిగతా పనులు చేయడానికి కాంట్రాక్టర్లు ముందుకు రావడంలేదని అందువల్ల ఆలస్యం అవుతుందని త్వరలో అక్కడ కూడా అభివృద్ధి పనులు చేపడుతామని తెలిపారు. 19 వార్డు కౌన్సిలర్ ఖాజా మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం లో ప్రజలకు సేవలను సులభతరం చేసేందుకు మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చారన్నారు. అప్పుడు సచివాలయంలో పది మంది ఉద్యోగులు అందుబాటులో ఉంటూ ప్రజా సంక్షేమ పథకాలు అందించారన్నారు. అయితే నేడు సచివాలయాలు కేవలం బిల్లు కలెక్టరుగా మారారే తప్ప ప్రజలకు ఎలాంటి పథకాలు అందడం లేదని ఆరోపించారు. మదనపల్లె మున్సిపాలిటీలో 42 సచివాలయాలుఉండగా అందులో 27 సచివాలయాలు అద్దె భవనాల్లో నిర్వహిస్తున్నారని అయితే వాటికి 8 నెలలుగా అద్దె చెల్లించకపోవడంతో ఆ భవన నిర్వాహకులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలోనే శాస్త్రి వీధిలోని సచివాలయం కు నాలుగు నెలల క్రితం తాళాలు వేయడం జరిగిందన్నారు. కేవలం సచివాలయాల్లో ఉద్యోగస్తులను పన్నులు కట్టించుకోవడానికి వినియోగిస్తున్నారు తప్ప ప్రజలకు సేవ అందించడంలో వెనుకబడిందని ఆరోపించారు. ఇందుకు కమిషనర్ బదులిస్తూ సిఎఫ్ఎంఎస్ వల్ల సచివాలయ భవనాలకు అద్దెలు పెండింగ్ లో పడ్డాయని త్వరలోనే వాటిని చెల్లిస్తామని తెలిపారు. మిగతా కౌన్సిలర్లు మాట్లాడుతూ ఇటీవల బహుదా కాలువ, డ్రైనేజీ వ్యవస్థ పరిశుభ్రతకు సాధారణ నిధుల కింద రూ.40 లక్షలు కేటాయించడంపై నిలదీశారు. దీనిని సభ ఆమోదించిన తర్వాతే ముందుకు తీసుకెళ్లాలని తెలిపారు. పారిశుధ్య కార్మికులకు ఐదు నెలలుగా జీతాలు అందకపోవడం పై ప్రశ్నించారు. వెంటనే వారికి జీతాలు చెల్లించాలని తెలిపారు. వారపు సంతలో రెండు నెలలుగా అక్రమ వసూళ్లు జరిగాయని, అక్రమ షెడ్లు, కరెంటు మీటర్లు ఉన్నాయని వీటిని నియంత్రించాలని పేర్కొన్నారు. వాటిపై చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

సామాజిక న్యాయం గురించి

గొప్పలు చెప్పుకోవడం హాస్యాస్పదం: తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లి: సామాజిక న్యాయం గురించి టిడిపి పార్టీ గొప్పలు చెప్పుకోవడం హాస్యాస్పదమని రాజ్య సభ మాజీ సభ్యులు డాక్టర్ ఎన్ తులసి రెడ్డి విమర్శించారు. శనివారం వేంపల్లి లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ పుట్టక ముందే,చంద్ర బాబు రాజకీయాలలోకి రాకముందే కాంగ్రెస్ పార్టీ విద్యా, ఉద్యోగాలలో ఎస్సీలకు 15 శాతం,ఎస్టీలకు 6 శాతం రిజర్వేషన్లు కల్పించిందన్నారు. యస్సీ, ఎస్టీ విద్యార్థులకు హాస్టళ్లు,గురుకుల పాఠశాలలు ప్రారంభించింది. కాంగ్రెస్.వీరికి భూముల పంపిణీ ప్రారంభించింది. తెలుగు దేశం పార్టీ,వైకాపా, జనసేన పార్టీలు పుట్టకముందే 1970లోనే బీసీ లకు విద్యా, ఉద్యోగాలలో 25 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీది.స్థానిక సంస్థల లో బీసీ లకు 34 శాతం రిజర్వేషన్లు కాంగ్రెస్ పార్టీ కల్పించింది .బీసీలకు హాస్టళ్లు,గురుకుల పాఠశాలలు ప్రారంభించిందన్నారు. ముస్లిం మైనారిటీలకు విద్యా, ఉద్యోగాలలో 4 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత కూడా కాంగ్రెస్‌దే అన్నారు. సామాజిక న్యాయం గురించి టిడిపి కానీ,వైకాపా కానీ, ఇతర పార్టీలు గానీ గొప్పలు చెప్పు కుంటే ఆంజనేయుని ముందు పిల్ల కోతులు కుప్పి గంతులు వేసినట్లే అని తులసి రెడ్డి ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడో అమలు చేసిన సామాజిక న్యాయం అనే అంశాన్ని టిడిపి మహానాడులో ఆరు శాసనాలలో పెట్టడం విడ్డూరమని పేర్కొన్నారు.

గాయపడిన టిడిపి కార్యకర్తకు

ప్రభుత్వం అండగా ఉంటుంది

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ప్రమాదవశాత్తు గాయపడిన టిడిపి కార్యకర్తకు ప్రభుత్వం అండగా ఉంటామని భరోసా ఇచ్చిన ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డప్పగారి మాధవి, పొలిట్ బ్యూరో సభ్యులు, కడప జిల్లా అధ్యక్షులు రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి అన్నారు. ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తెలుగుదేశం కార్యకర్త కిరణ్ కుమార్ ను పరామర్శించడం జరిగింది. ప్రమాదం జరిగిన తీరును కిరణ్ కుమార్ రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. బాధలో ఉన్న కిరణ్ కుమార్ రెడ్డి తల్లి తండ్రులను పరామర్శించి సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ అన్ని విధాలా అండగా ఉంటారని భరోసా ఇచ్చారు. ఖర్చుల నిమిత్తం 40వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే వైద్యానికి కావలసిన పూర్తి ఖర్చులు భరిస్తామని హామీ ఇచ్చారు. చేతులు పెట్టించడానికి కావలసిన ఏర్పాట్లను ప్రభుత్వంతో మాట్లాడి, మరలా అతని మామూలు మనిషి అవ్వకాడానికి కావలసిన అన్ని చర్యలు తీసుకుంటామని, కిరణ్ కుమార్ కుటుంబానికి పార్టీ అధిష్టానం అండగా ఉంటుందని, అన్ని విధాలా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు.

జగన్ హయాంలోనే పులివెందుల అభివృది

: వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి శ్యామలారెడ్డి

విశాలాంధ్ర-పులివెందుల: వైసిపి అధినేత జగన్ హయాంలోనే పులివెందుల అభివృద్ధి చెందిందని వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి శ్యామలారెడ్డి పేర్కొన్నారు. పులివెందుల పట్టణ పరిధిలోని వైఎస్సార్ స్పోర్ట్స్ కాంప్లెక్సు, అహెూబిలాపురం జెడ్పీ ఉన్నత పాఠశాలను శనివారం ఆమె సందర్శించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ భావితరాలను దృష్టిలో ఉంచుకుని సుమారు రూ.28కోట్ల వ్యయంతో వైఎస్సార్ స్పోర్ట్స్‌కాంప్లెక్సును ఏర్పాటు చేశారన్నారు. ఇక్కడ క్రీడాకారులకు అవసరమైన మౌళిక సదుపాయాలు కూడా ఉన్నాయ న్నారు. ఈ స్పోర్ట్స్ కాంప్లెక్సును పాఠశాల చెంతనే ఏర్పాటు చేశారన్నారు. అటు చదువుకోవడం ఇటు సమీపంలోని క్రీడామైదా నానికి వెళ్లేలా సౌకర్యం ఏర్పాటు చేశారన్నారు. వైసిపి అధినేత జగన్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలల్లో నాడు-నేదు ఒకటన్నారు. నాడు-నేడు కార్యక్రమంలో తమకెంతో నచ్చిందన్నారు. నాడు నేడు ద్వారా రాష్ట్రంలోని ప్రతి పాఠశాల సరికొత్త రూపాంతరం సంతరిం చుకుందని ఆమె తెలిపారు.ముఖ్యంగా పాఠశాలల తీరు చూస్తే ఇక్కడే చదవాలనేలా విద్యార్థులకు ఆలోచన వస్తుందన్నారు. పాఠశాలలో కూడా విద్యార్థులకు అవసరమైన సదుపాయాలను జగన్ ప్రభుత్వం కల్పించిందన్నారు. ఇలా పులివెందుల పట్టణంలో జగన్ హయాంలో మరెన్నో అభివృద్ధి చెందాయని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆవగింజంత అభివృద్ధి కూడా కన్పించలేదని ఆరోపించారు. జగన్ చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కొంత వరకు విఫలమయ్యాన్నారు. ఐదేళ్ల జగన్ పాలనను మళ్లీ ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు సిద్ధంగా ఉన్నామని, ఈ పరిణామ క్రమంలోనే తాను పులివెందుల ప్రాంతాన్ని పర్యటించినట్లు శ్యామలారెడ్డి వెల్లడించారు.

కొత్త పింఛన్లు ఊసే లేదు.స. హ. చ అధ్యక్షులు మద్దిరాళ్ళ మల్లికార్జున

విశాలాంధ్ర- పీలేరు: ఎన్నికలు ముందు దొంగ హామీలతో ప్రజలను మోసం చేసి, దగా చేసి, గెలిచి, గద్దెనెక్కిన కూటమి ప్రభుత్వం లో కొత్త పింఛన్ల ఊసే లేదని వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ పీలేరు నియోజక వర్గం సమాచార హక్కు చట్టం అధ్యక్షులు మద్దిరాళ్ళ మల్లికార్జున అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తవుతున్న ఇచ్చిన హామీలు నెరవేర్చలేని స్థితిలో ఈ ప్రభుత్వం ఉండటం చాలా బాధాకరం అన్నారు. కూటమి ప్రభుత్వం వస్తే, కొత్త పెన్షన్లు వస్తాయనే పేరాశతో, ఓట్లు వేసి అందలం ఎక్కిస్తే, పేదవారి ఆశలు అడియాశలు చేస్తున్నారని మండిపడ్డారు. ఎన్నికలు ముందు ఒక్క ఓ సీ లకు తప్పా, మిగిలిన కులాలు వారందరికీ, ఎస్సీ, ఎస్టీ, బీ సీ, మైనార్టీ మొదలగు వారికి 50 సంవత్సరాలకే పింఛన్లు ఇస్తామని, ఉత్తర ప్రగడ్బాలు పలికి, గెలిచి గద్దెనెక్కిన కూటమి ప్రభుత్వం నోట ఆమాటే రాక పోవడం చాలా విడ్డూరంగా ఉందన్నారు .ఏరు దాటే%శీ%తవరకు ఓడ మల్లన్న - ఏరు దాటాక బోడి మల్లన్న అనే చందంగా ఈ కూటమి ప్రభుత్వం ఉందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 3,000 నుండి 4,000 రూపాయలు పింఛన్లు ఇస్తున్నామని, చాలా గొప్పగా చెప్పుకుంటూ,సంకలు గుద్దుకుంటున్న కూటమి నాయకులు గత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ%శీ%లో జగన్మోహన్ రెడ్డి హయాంలో ఎంతమందికి పింఛన్లు పంపిణీ చేశారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం వికలాంగులు, మానసిక వికలాంగులు, మంచానికే పరిమితమైన పింఛను లబ్ధిదారులను దశల వారి గా వెరిఫికేషన్ పేరుతో అనేక ఇక్కట్లకు గురి చేస్తూ, వెరిఫికేషన్ పూర్తయిన తదుపరి ఎంతమందికి పింఛన్లు ఇస్తారో, నిజనిర్ధారణ చేసుకొని చెప్పాలన్నారు. కొత్త పెన్షన్లు కోసం అర్హులైన నిరుపేదలు వేయికళ్లతో ఎదురుచూస్తున్నారని,ఇకనైనా కొత్త పెన్షన్లు మంజూరు చేసే దిశగా ప్రస్తుత ప్రభుత్వం దృష్టి పెట్టాలన్నారు. ఇంకా కల్లబొల్లి మాయమాటలు చెబుతూ, కాలయాపన చేస్తున్న, ఈ కూటమి ప్రభుత్వానికి ప్రజలు తగిన సమయంలో, తగిన విధంగా, బుద్ధి చెబుతారన్నారు.

43వ డివిజన్‌లో పింఛన్లు పంపిణీ ఖాజాపీర్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వృద్ధులకు వికలాంగులకు ఒంటరి మహిళలకు పింఛన్ అందుకునే ప్రతి ఒక్కరికి ఇంటి వద్దకు వెళ్లి పెన్షన్ అందిస్తుందని అందులో భాగంగానే శనివారం నగరంలోని 43 వ డివిజన్ లో పింఛన్ దారులకు ఇంటి వద్దకే వెళ్లి పింఛన్ అందించడం జరిగిందని డివిజన్ ఇంచార్జ్ పఠాన్ ఖజాపీర్ అన్నారు. మా తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు పోలీట్ బ్యూరో సభ్యులు రెడ్డప్ప గారి శ్రీనివాసుల రెడ్డి, కడప ఎమ్మెల్యే ప్రభుత్వ విప్. రెడ్డప్ప గారి మాధవి రెడ్డిల ఆదేశాల మేరకు డివిజన్ లో పింఛన్ పంపిణీ కార్యక్రమం చేపట్టామని తెలిపారు. ఒకటవ తేదీ ఆదివారం కావడంతో ఈ నెల 31 వ తేదీ శనివారం పింఛన్ దారులకు ఒకరోజు ముందే అందించామని తెలిపారు. ప్రతి పింఛన్ దారులకు ప్రతినెల పింఛన్ అందించడమే మా ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు. అదే క్రమంలో మహానాడు విజయవంతం చేసినందుకు డివిజన్ ప్రజలకు డివిజన్ లో పలకరిస్తూ ప్రతి ఒక్కరికి కృతజ్ఞత లు తెలిపామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, క్లస్టర్ ఇంచార్జి హరిప్రసాద్, బూత్ ఇన్‌చార్జులు పాల్గొన్నారు.

వైభవంగా స్వామివారి ఉట్ల తిరణాలు

విశాలాంధ్ర-రామసముద్రం :మండలంలోని మినికి గ్రామంలో వెలిసిన కళ్యాణ వెంకటరమణ స్వామి ఉట్ల తిరునాళ్లు శనివారం అత్యంత వైభవంగా జరిగింది ఆలయ ప్రధాన అర్చకులు సురేష్ బట్టర్ స్వామి అమ్మవార్లను ప్రత్యేకంగా పూజలు చేసి అభిషేకాలు నిర్వహించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు మినికి మహిళా భక్తురాలు ఉట్ల తిరణాలకు గంగాజలంతో ప్రారంభించారు చుట్టుపక్కల గ్రామాల నుండి పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని ఉట్ల తిరునాళ్లు తిలకించారు భక్తులకు గ్రామస్తులు ఉదయం 10:00 నుండి సాయంకాలం వరకు ఉచిత భోజన సౌకర్యం ఏర్పాటు చేశారు.

కడప జిల్లాను అన్ని విధాల అభివృద్ధి చేసిన నాయకుడు వైయస్

వైఎస్సార్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిఎస్.సతీష్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: వైయస్సార్ కడప జిల్లాకు సేవచేసి అభివృద్ధి పథంలో నడిపించిన వ్యక్తి జిల్లాను అన్ని విధాల అభివృద్ధి చేసిన వ్యక్తి వైయస్ రాజశేఖర్ రెడ్డి అని అటువంటి నాయకుడి విగ్రహానికి పచ్చ జెండాలు కట్టడం దారుణం మని. వైఎస్సార్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి. ఎస్.సతీష్ కుమార్ రెడ్డి, అన్నారు ఈ మేరకు శనివారం నగరంలోని వైయస్సార్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి రాష్ట్రంలో కక్షపూరిత రాజకీయాలు చేస్తున్నారని ఎవరైనా నోరు విప్పి మాట్లాడితే వారిపై కేసులు నమోదు చేయడం దారుణంగా ఉందన్నారు.పులివెందులలో రాజశేఖర్ రెడ్డి సర్కిల్ కు జెండాలు కట్టారని సున్నితంగా ఇది తప్పు అని పోలీసులకు అవినాష్ రెడ్డి పిర్యాదు చేస్తే పట్టించుకోలేదన్నారు.మొన్న యువకులను నడిరోడ్డుపై ఇష్టారీతిన కొట్టారు కొందరు అధికారులు ఇలాంటి కార్యక్రమాలు చేస్తే సహించేది లేదన్నారు. రేపు వైఎస్సార్సీపీ గెలిచాక ఏదైనా జరిగితే బాధ్యత ఎవరిదన్నారు. మహానాడులో వైఎస్సార్సీపీ వాళ్లకు తడిసిపోతుంది అంటున్నారు మాకు కాదు తడిసిపోయేది..మీ కార్య కర్తలకు తడిసిపోతుం దన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ఏడాదికావస్తున్న ఇంత వరకు సంక్షేమ పథకం కూడా అమలు కాలేదు అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఒక్క పెన్షన్ కూడా కొత్తది ఇవ్వలేదన్నారు. రాష్ట్రంలో ఎక్కడ అభివృద్ధి చేయకుండా రాజు దానిని బూసిగా చూపించి ఉన్న డబ్బులు అతా అక్కడే పెడితే రాష్ట్రంలో అభివృద్ధి ఎలా జరుగుతుందని ప్రశ్నించారు. మా నాయకుడి విగ్రహం చుట్టూ ఉన్న జెండాలను పీకితే హత్యాయత్నం కేసులు పెడతారా అని ప్రశ్నించారు. రాబోయే రోజుల్లో ప్రజలు మార్పు కోరుకుంటారు ప్రభుత్వాలు మారుతాయి కనీసం ఇలా చేయడం తప్పు అని చంద్రబాబు కూడా చెప్పకపోవడం విడ్డూరంగా ఉందన్నారు.

వైఎస్సార్సీపీ స్టేట్ యూత్ వింగ్ జాయింట్ సెక్రటరీగా కాలాడి వినయ్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : వైఎస్సార్సీపీ రాష్ట్ర యూత్ వింగ్ జాయింట్ సెక్రటరీగా కాలాడి వినయ్ కుమార్ రెడ్డి ఎన్నికైనట్లు పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి అదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. అనంతరం కాలాడి వినయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నన్ను నమ్మి ఇంతటి బాధ్యతాయుతమైన స్టేట్ యూత్ వింగ్ జాయింట్ సెక్రెటరీగా ఎన్నికకు సహకరించిన మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి, ఎంపీ మిదున్ రెడ్డికి, వైఎస్ఆర్సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డికి, వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఆర్.రమేష్ కుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని వైఎస్ఆర్సిపి పార్టీని బలోపేతం చేసేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు.

పీలేరు ఏరియా ఆస్పత్రి 108 అంబులెన్సు సేవలను తనిఖీ చేసిన డి. సి. డాక్టర్ లోకవర్ధన్

విశాలాంధ్ర-పీలేరు:పీలేరు ప్రభుత్వ ఆస్పత్రి లో డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవలను అన్నమయ్య జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ లోకవర్ధన్ తనిఖీ చేశారు. ఈ సందర్బంగా డాక్టర్ లోకవర్ధన్ మాట్లాడుతు ప్రభుత్వ ఆస్పత్రులలో డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవలలో భాగంగా సర్జరీలు జరిగేలా వైద్య మిత్రలు కృషి చేసి ప్రజలలో ఎన్టీఆర్ వైద్య సేవలపై అవగాహన కల్పించాలని తెలిపారు. అనంతరం రోజూ వారి ఓ. పి వివరాలు వారిలో ఎంతమంది ఎన్టీఆర్ వైద్య సేవ కింద నమోదు ఐనారని ఆరా తీశారు. ఎన్టీఆర్ వైద్య సేవ వార్డు లోని రోగులను కలసి వారికి అందుచున్న సేవలపై వారిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం 108అంబులెన్సు ను చెక్ లిస్ట్ ప్రకారం తనిఖీ చేసి లాగ్ బుక్ ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో వైద్య మిత్ర లక్ష్మి, 108 సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షేమానికి అభివృద్ధికి నిలువెత్తు సాక్ష్యం టిడిపి ఏఎంసీ చైర్మన్ పురం రామ్మూర్తి

విశాలాంధ్ర-పీలేరు: సంక్షేమానికి అభివృద్ధికి నిలవెత్తు సాక్ష్యం మార్గ దర్శకం నిదర్శనం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని ఏఎంసీ చైర్మన్ పురం రామ్మూర్తి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవుని కడపలో నిర్వహించిన మహానాడుకు ప్రజలు స్వచ్ఛందంగా రావడం కనీవిని ఎరుగని రీతిలో మహానాడు చరిత్ర సృష్టించడం టిడిపికే సాధ్యమైందని ఆయన అన్నారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి సంక్షేమ క్యాలెండర్లను కూడా త్వరలో ప్రకటిస్తారని స్వయానా తమ అధినేత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారని అన్నారు నాయకత్వం సమృద్ధిగా పనిచేస్తే ఏ కార్యక్రమాట్కనా సజావుగా జరుగుతుందని కడప మహానాడు నిర్వహణలో తమ అధినాయకుడు పీలేరు శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ద్వారా నిరూపితమైందని ఆయన వెల్లడించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సర కాల వ్యవధిలో గత ప్రభుత్వంలో పేరుకుపోయిన బకాయిలు, గుంతల మయమైన రోడ్లు సరిచేస్తూ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న సూపర్ సిక్స్ హామీలను ఇదివరకే మెగా డీఎస్సీ ఉచిత సిలిండర్ లతోపాటు జూన్ నెలలో పాఠశాలలు ప్రారంభం తేదీ నాటికి తల్లికి వందనం ఆగస్టులో ఆగస్టు 15 ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు.తెలుగుదేశం పార్టీలో కష్టపడిన వారికి ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుందని అలాగే తమ అధినాయకుడు పీలేరు శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి సహకారం ఆయన ఆధ్వర్యంలో పీలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ గా సోమవారం అంగరంగ వైభవముగా ప్రమాణ స్వీకారోత్సవం చేయనున్నామని ఇందులో పార్టీలకు అతీతంగా ముఖ్య అభిమానులు నల్లారి అభిమానులు తెలుగుదేశం పార్టీ శ్రేణులు నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరూ అధిక సంఖ్యలో పాల్గొని ప్రమాణస్వీకారానికి విచ్చేసి విజయవంతం చేయాలని పురం రామ్మూర్తి ఈ సందర్భంగా తెలిపారు.

ఈనెల 4, 5న ఎల్లమ్మ తల్లి తిరుణాల మహొత్సవ కార్యక్రమం

విశాలాంధ్ర- లక్కిరెడ్డిపల్లె : ఈనెల 4, 5న శ్రీ ఎల్లమ్మ తల్లి తిరునాళ్ల మహొత్సవ కార్యక్రమంను నిర్వహించనున్నట్లు బూడిదగుంటపల్లి శనివారం గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమాన్నీ వైఎస్ఆర్సిపి అధికార ప్రతినిధి మాజీ ఎమ్మెల్యే రెడ్డప్ప గారి రమేష్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహింప తలపెట్టినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ నెల 4న అమ్మవారికి అభిషేక పూజలు, అలంకరణ, తదుపరి అన్నదాన కార్యక్రమంను నిర్వహించినట్లు తెలిపారు. రాత్రికి చాందిని బండ్ల మెరవణి, హరికథ కాలక్షేపం జరుగునని తెలిపారు. 5న అమ్మవారికి బోనాలు సమర్పణ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని యావన్మంది భక్తులు పాల్గొనాలని కోరారు.

శ్రీ అభయ ఆంజనేయ స్వామి విగ్రహ పునఃప్రతిష్ట

విశాలాంధ్ర- రాయచోటి రూరల్ : అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం రామాపురం మండలం కుమ్మరపల్లె గ్రామం సూరకవాండ్లపల్లె సబ్ స్టేషన్ ఎదురుగా అభయ ఆంజనేయ స్వామి విగ్రహ పునః ప్రతిష్ట సందర్భంగా ఆలయ ధర్మకర్త గుర్రాల వెంకటరమణ (మన్నేరువాండ్లపల్లె) ఆహ్వానం మేరకు శనివారం రోజు రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు విచ్చేసిన సందర్భంగా ఆహ్వానితులు ఆత్మీయంగా ఘనస్వాగతం పలికినారు, ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపించి, శాలువ కప్పి సన్మానం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈసందర్భంగా ప్రసాద్ బాబు మాట్లాడుతూ ప్రజలందరు సుఖ సంతోషాలతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు. భక్తి శ్రద్ధలతో గ్రామ ప్రజలు అందరు కలిసి ఆలయ పునః ప్రతిష్ట చేసి విజయవంతంగా కార్యక్రమాలను పూర్తిచేసిన ఆలయకమిటీ సభ్యులను ప్రసాద్ బాబు అభినందించారు. ఈకార్యక్రమంలో వెంకటేసు, మన్నేరు రామాంజనేయులు, పసుపులేటి నాగేంద్ర, మన్నేరు రాజా, మన్నూరు గుణమూర్తి,కొట్టె శేఖర్, బడిశెట్టి రవి, వాకా వాసు, సందిగారి వెంకటరమణ,గరికపాటి సురేంద్ర, మన్నూరు శ్యామ్,తదితరులు పాల్గొన్నారు.

ఉక్కు పరిశ్రమ ఏర్పాటుతో యువతకు ఉద్యోగ అవకాశాలు :చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి

విశాలాంధ్ర- జమ్మలమడుగు : ఉక్కు పరిశ్రమ జమ్మలమడుగు ప్రాంతంలో నెలకొల్పడం ద్వారా నిరుద్యోగవై యువతి, యువకులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి పేర్కొన్నారు. శనివారం ఉదయం జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి ఇంచార్జ్ భూపేష్ సుబ్బరామి రెడ్డి మాట్లాడుతూ మహానాడు వేదికగా కడపలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జమ్మలమడుగు నియోజకవర్గ నిరుద్యోగులకు, ప్రజలకు వరాలు ప్రకటించినందుకు నియోజకవర్గ ప్రజలు, నిరుద్యోగుల తరుపున ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు భూపేష్ సుబ్బరామి రెడ్డి తెలిపారు. మహానాడుతో జిల్లాలోని టిడిపి నాయకులలో,కార్యకర్తలలో ప్రజలలో నూతన ఉత్తేజం కలిగిందన్నారు. జూన్12 లోపల ఉక్కు పరిశ్రమ పనులు ప్రారంబిస్తామని చెప్పడం హర్షించతగ్గ విషయం అన్నారు. ఉక్కు పరిశ్రమ పనులు ప్రారంభం నుంచే ఎంతో మందికి ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా ఉద్యోగ ,ఉపాధి అవకాశాలు ఏర్పడుతాయన్నారు. గండికోట మన నియోజకవర్గంలో ఉండటం మన ప్రాంతానికే గర్వకారణం అన్నారు. రాష్ట్ర స్థాయిలోనే కాక దేశ స్థాయిలో గండికోటకు చరిత్ర ప్రకారంగా, గండికోట గ్రాండ్ కెన్యాన్ ద్వారా ప్రసిద్ధి చెందించడానికి మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అడుగులు వేస్తున్నారని అందులో భాగంగానే శ్రీకృష్ణ దేవరాయుల 100 అడుగుల విగ్రహ ఏర్పాటు చేస్తామని చెప్పడం టూరిజంపై ముఖ్యమంత్రి కి ఉన్న చిత్తశుద్ధి అర్థమవుతుందన్నారు. అలాగే పంపు స్టోరేజ్, సోలార్, విండ్ ఎనర్జీ కంపెనీల ద్వారా మన నియోజకవర్గంలోని ఎంతో మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశలు లభిస్తాయన్నారు. మహానాడుకు మన నియోజకవర్గం నుంచి అధిక సంఖ్యలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు వచ్చి విజయవంతం చేసినందుకు పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి శ్రీనివాసులు, జమ్మలమడుగు టీడీపీమండల అధ్యక్షుడు యూత్ నాగేశ్వర్ రెడ్డి, రాయల కిరణ్, రామాంజనేయులు రెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కౌన్సిల్ మహాసభను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-రాయచోటి రూరల్ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కె.ఆర్.సూర్యనారాయణ, ఎం.రమేష్ కుమార్ ఆధ్వర్యంలో ఈనెల 5 న విజయవాడ లోని లయోలా కాలేజ్ ఆడిటోరియంలో జరగనున్న రాష్ట్ర కౌన్సిల్ సమావేశం లో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేసి మన ఐక్యతను చాటాలని ఏ.పీ.జీ.ఏ. తాలూకా ప్రెసిడెంట్ ఓ.సాయి కుమార్, కార్యదర్శి డి.సునీత్, జిల్లా ఉపాధ్యక్షులు జి వెంకటేశ్వర్లు అన్నారు. 'ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్లు, మరియు ఔట్సోర్సింగ్,వార్డ్, మరియు విలేజ్ సెక్రటేరియట్ ఉద్యోగులకు విజ్ఞప్తి'అంటూ ఏపీ ఉద్యోగుల సంఘం ఆహ్వాన కమిటీ వారు ముద్రించిన కరపత్రాలను శనివారం రాయచోటి కలెక్టరేట్ లోని సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలంలో పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఐ అండ్ పి ఆర్ ఉద్యోగి దొరబాబు కరపత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నాయకులు మాట్లాడుతూ సిట్టింగ్ లేదా విశ్రాంత న్యాయమూర్తి నేతృత్వంలో 12వ పిఆర్సి కమిషన్ వెంటనే నియమించాలి. మధ్యంతర మృతిని వెంటనే ప్రకటించాలి. 20 వేల కోట్లకు పైగా ఉన్న పెళ్లి పి.ఆర్.సి,డి.ఏ, ఎస్.ఎల్. ఎస్,ఏ.పీ.జి.ఎల్.ఐ, కాల పరిమితి తో కూడిన రూట్ మ్యాప్ ను విడుదల చేయాలి. వంటి 14 అంశాల ప్రధాన డిమాండ్లపై చర్చించి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడానికి రాష్ట్ర కౌన్సిల్ మహాసభలు ఏర్పాటు చేయడం జరిగిందని వారు చెప్పారు.

టిడిపి కూటమి పాలనలో విద్యా వ్యవస్థ అస్తవ్యస్తం

విశాలాంధ్ర- రాయచోటి రూరల్ : టిడిపి కూటమి పాలనలో పాఠశాల విద్యా వ్యవస్థ అస్త వ్యస్తం అయిందని,భ్రష్టుపట్టిందని రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్.తులసి రెడ్డి విచారం వెలిబుచ్చారు.శనివారం రాయచోటి లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో ప్రాథమిక, ప్రాథమికోన్నత,ఉన్నత పాఠశాలని మూడు రకాల పాటశాలలుండేవని,అందరికీ సౌకర్యంగా,సౌలభ్యంగా వుండేవని అన్నారు. వైకా పాలనలో శాటలైట్ ఫౌండేషన్, ఫౌండేషన్, ఫౌండేషన్ం,ప్రి హై స్కూల్, హై స్కూల్, హైస్కూల్ అని ఆరు రకాల స్కూల్లు పెట్టి అయోమయం చేశారు. కొండ నాలుకకు మందు వేస్తే వున్న నాలుక వూడి పోయిందన్నట్లు టిడిపి కూటమి ప్రభుత్వం పాటశాలవిద్యను 9 రకాలుగా విభజించి చీలికలు పేలికలుగా చేసింది. హై స్కూళ్ళలో ఉపాధ్యాయ, విద్యార్థుల నిస్పత్తిని 1:40 బదులు 1:53 చేసిన ఫలితంగా 6,428 మంది ఉపాధ్యాయులు మిగులుగా తేలినారు. ఈ నేపథ్యంలో 16347 ఉపాధ్యాయ పోస్టుల మెగా డీఎస్సీ ప్రశ్నార్థకమయింది. పాఠశాల విద్యలో తెలుగు మాధ్యమాన్ని రద్దు చేస్తూ వైకాపా ప్రభుత్వం జారీ చేసిన జీవో 85 ను తాము అధికారంలోకి వస్తె రద్దు చేస్తామని టిడిపి కూటమి హామీ ఇచ్చింది.అధికారం లోకి వచ్చి సంవత్సరం కావస్తున్నా జీవో 85 ను రద్దు చేయకపోగా మరింత పకడ్బందీగా అమలు చేస్తోంది. ఆ విధంగా టిడిపి కూటమి మాట తప్పింది. తొలి భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ లో పాఠశాల విద్యలో తెలుగు మాధ్యమాన్ని రద్దు చేయడం చారిత్రిక తప్పిదం. దీనివలన ఎన్ టి ఆర్ ఆత్మ క్షోభిస్తుంది. ప్రాథమిక పాఠశాల విద్యలో తెలుగు మాధ్యమాన్ని తప్పనిసరి చేయాలి. తెలుగు మాధ్యమం లో చదివిన వారికి ఉన్నత విద్య ప్రవేశాలలో,ఉద్యోగాలలో 3 శాతం అదనపు మార్కులు కలపాలి. కాంగ్రెస్ పాలనలో వున్నట్లే పాఠశాల విద్యలో 3 రకాల పాఠశాలలు మాత్రమే ఉండాలి. ఉన్నత విద్య లో ఉపాధ్యాయుల,విద్యార్థుల నిష్పత్తి 1:40 గా వుండాలి. మెగా డీఎస్సీ ని యధాతధంగా నిర్వహించి పాఠశాలలు తెరిచే లోప్ ఉద్యోగ నియామక పత్రాలు ఇవ్వాలి.మీడియా సమావేశంలోఏపీసీసీ ప్రధాన కార్యదర్శి అల్లా బకష్, ఎస్ఎండీ గౌస్,దర్బార్,చెన్న కృష్ణ, మన్సూర్,సయ్యద్ అలీ,రఫీ,ఖాదర్,బాబా సర్దార్, ఇమ్రాన్ఖాన్, షబ్బీర్,ఖాదర్ ఖాన్,ఇంతియాజ్ అలీ,తదితరులు పాల్గొన్నారు.

సిఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం - ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : సిఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం అని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్, కడప కుడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మెన్ తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కారూపానందరెడ్డి సతీమణి తెలుగు మహిళా నాయకురాలు ముక్కా వరలక్ష్మి పేర్కొన్నారు. శనివారం పుల్లంపేట మండలంలో పర్యటించి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు అయిన చెక్ లను తీసుకుని స్వయంగా భాదితుల నివాసాలకు వెళ్లి అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు.పుల్లంపేట మండలంలోని టి కమ్మపల్లి గ్రామపంచాయతీలోని ఎగువరెడ్డిపల్లి గ్రామానికి చెందిన నిఖిత (మృతి చెందారు)వారి కుటుంబ సభ్యుల చేతికి 3,06,702 రూపాయల చెక్,అనంతసముద్రం గ్రామపంచాయతీలోని పుల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన బుగ్గల వెంకటసుబ్బారెడ్డి కి 55,000 వేల రూపాయలు చెక్ ను, వత్తలూరు గ్రామానికి చెందిన సిద్దవటం సీతమ్మ కు 36,250 వేల రూపాయలు చెక్ ను, పుల్లంపేట టౌన్ కు చెందిన షేక్ సహీన కు 85,000 వేల రూపాయలు చెక్ లను తీసుకుని భాదితుల నివాసాలకు వెళ్లి అందజేసి వారిలో సంతోషాన్ని నింపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు,కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమం

విశాలాంధ్ర-గాలివీడు : జిల్లా వైద్య ఆరోగ్య శాఖ,జిల్లా ఎయిడ్స్ నివారణ,నియంత్రణ సంస్థ, కోర్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శనివారం కేసీ నటరాజ్ కళా బృందంతో వీధి నాటకం ద్వారా ఎయిడ్స్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గాలివీడు ఆర్టీసీ బస్టాండ్ లో వీది నాటకం ద్వారా ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది, ఎలా వ్యాపించదు, రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి. ఎయిడ్స్, క్షయ వ్యాధి సంబందం, సుఖ వ్యాధులు చికిత్స గూర్చి,కండోమ్ ఉపయోగం వివరించారు. ఈ కార్యక్రమంలో ఐ సి టి సి కౌన్సిల్,ఎల్ డబ్ల్యు సంస్థ సిబ్బంది మహబూబ్ బాషా, అల్లావల్లి, డి.ఆర్పి. వి.సి.ఎస్ సంస్థ సభ్యులు స్వాతి ,చంద్రకళ ,నాగేశ్వరమ్మ, ఖాదరవల్లి, కళాకారులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

1 నుండి రేషన్ షాపుల్లో సరుకుల పంపిణీ..

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు మండల తహసిల్దార్ రాజసింహ నరేంద్ర మాట్లాడుతూ ఇకపై లబ్ధిదారులు తమ నివాస ప్రాంతాలకు దగ్గరలో ఉన్న రేషన్ షాపుల్లో సరుకులు తీసుకోవాలని వృద్ధులు ,వికలాంగులకు ఇంటి వద్దకే రేషన్ సరుకులు పంపిణీ చేస్తామని తహసీల్దార్ తెలిపారు. రేషన్ సరుకుల పంపిణీ ప్రతి డీలర్ పండుగ వాతావరణం లో చేయాలని మైదుకూరు మండల తాసిల్దార్ రాజ సింహం నరేంద్ర తెలిపారు. ప్రతి ఒక్కరికి రేషన్ అందేలా ఎండియు వ్యవస్థను ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. 60 సంవత్సరాల నిండిన వృద్ధులకు, వికలాంగులకు ప్రతినెల 5వ తేదీ లోపు ఇంటి వద్దకే సరుకులు అందిస్తామని స్పష్టం చేశారు.వినియోదారులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా డీలర్లు చర్యలు చేపట్టాలన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థలో అవకతవకలకు తావు లేకుండా పంపిణీ చేయాలన్నారు. ప్రతి డీలరు ఈపోస్ ,వేయింగ్ మిషన్ల పనితీరు ముందుగానే పరిశీలించుకోవాలన్నారు. వినియోదారులకు సక్రమంగా సరుకులను పంపిణీ చేయాలని తాసిల్దార్ నరేంద్ర తెలిపారు.

మహానాడును విజయవంతం చేసిన డివిజన్ ప్రజలకు కృతజ్ఞతలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప జిల్లాలో ఏర్పాటుచేసిన మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు 38 వ డివిజన్ ప్రజలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నానని 38 వ డివిజన్ ఇంచార్జ్ ఆసిఫ్ మైనార్టీ యువ నాయకులు హనీఫ్ లు పేర్కొన్నారు.శనివారం వారు మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు యువ నాయకుడు నారా లోకేష్ కడపలో మహానాడు ఏర్పాటు చేసేందుకు అంగీకరించినందుకు మా నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. అదే క్రమంలో కడప జిల్లా తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు జిల్లా ఇన్చార్జ్ రెడ్డప్ప గారి శ్రీనివాసులు రెడ్డి, కడప ఎమ్మెల్యే , ప్రభుత్వ విప్ రెడ్డప్ప గారి మాధవి రెడ్డి జిల్లాలో మహానాడు ను విజయవంతం చేసేందుకు శ్యా య శక్తుల కృషిచేసి విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ మహానాడుకు రాష్ట్రవ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం.గొప్ప విషయం అన్నారు. గత వైసిపి ప్రభుత్వం లో ఎంతో విసుగు చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ఈ మహానాడు ద్వారా ప్రతి ఒక్కరిలో జోష్ నింపిందన్నారు.

మిట్స్‌లో ప్రపంచ పొగాకు రహిత దినోత్సవం

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లె సమీపం లోని మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్ నందు ప్రపంచ పొగాకు రహిత దినోత్సవాన్ని యెన్.ఎస్.ఎస్. మరియు యెన్.సి.సి వారు నిర్వహించినారు. ఈ కార్యక్రమమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్ మాట్లాడుతూ పొగాకు వల్ల కలిగే హానికరమైన ప్రభావాల గురించి అవగాహన పెంచడం మరియు విద్యార్థులు, అధ్యాపకులు మరియు సమాజంలో పొగాకు రహిత జీవనశైలిని ప్రోత్సహించడం ముఖ్యమని ఆయన అన్నారు. ఆయన మాట్లాడుతూ జీవనశైలి ఎంపికలను తెలుసుకోవడం యొక్క ప్రాముఖ్యతను ఆయన అన్నారు. ఆరోగ్యకరమైన జీవనానికి రాయబారులుగా మారాలని మరియు పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండేలా వారి సహచరులను మరియు కుటుంబ సభ్యులను ప్రభావితం చేయాలని ఆయన విద్యార్థులకు తెలిపారు. యువత మార్పుకు మార్గదర్శకులు అని పొగాకు రహిత తరం ఆరోగ్యకరమైన జీవనానికి నాంది అన్నారు. సిగరెట్ తాగడం, పొగాకు నమలడం, రెండు రూపాలు సమానంగా ప్రాణాంతకం అని, ఒకే తేడా ఏమిటంటే ధూమపానం ప్రభావాలు మొత్తం శరీరంపై త్వరగా కనిపిస్తాయిఅని, అయితే పొగలేని పొగాకు నోరు, గొంతు నుండి ప్రారంభించి శరీరాన్ని నెమ్మదిగా నాశనం చేస్తుంది అని అన్నారు. పొగాకు ఏ రూపంలో వినియోగించినా, అది గుండె, ఊపిరితిత్తులు మరియు శరీరంలోని ప్రతి కణాన్ని ప్రభావితం చేస్తుంది అని అన్నారు. దానిని వదిలివేయడమే ఉత్తమ పరిష్కారమని ఆయన అన్నారు. కార్యక్రమం లో యెన్.సి.సి లెఫ్టినెంట్ డాక్టర్ నవీన్ కుమార్, యెన్ ఎస్ ఎస్ కో ఆర్డినేటర్ రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

చెత్త కుప్పలో ప్రభుత్వ వైద్యశాల మందులు

విశాలాంధ్ర - నందలూరు : మండలంలోని నాగిరెడ్డి పల్లె మేజర్ గ్రామపంచాయతీ నందలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానం సమీపంలోని చెత్త కుప్పలో ప్రభుత్వ వైద్యశాలకు సంబంధించిన మాత్రలు శనివారం దర్శనమిచ్చాయి. ఇందులో కాలం చెల్లిన మాత్రలతో పాటు 2026 సంవత్సరం వరకు సమయం ఉన్న మాత్రలు కూడా లభ్యం. ఇలా రోగులకు అందవలసిన మాత్రలు చెత్త కుప్పల పాలు కావడం పై తీవ్ర విమర్శలు. ఉన్నత అధికారులు తక్షణమే స్పందించి విచారణ జరిపి మాత్రలు పడేసిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేశారు. ఈ సంఘటనపై ప్రభుత్వ వైద్యులు డాక్టర్ శరత్ కమల్‌ని వివరణ కోరగా పిహెచ్ సి కి గత మూడు సంవత్సరముల నుండి స్టాక్ ను చెక్ చేయగా ఆ టాబ్లెట్లు తమ పిహెచ్‌సికి సంబంధించిన కాదని అన్నారు. అదేవిధంగా నందలూరు, నాగిరెడ్డి పల్లెకు సంబంధించిన సిబ్బందిని పూర్తిగా విచారించగా ఆ మందులు తమవి కాదని స్పష్టంగా తెలియజేశారని అన్నారు.

ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం

విశాలాంధ్ర -కడప : ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జిల్లా మరియు వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. నాగరాజు ఆధ్వర్యంలో రిమ్స్ డెంటల్ కాలేజ్ నుండి రాజీవ్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నాగరాజు పొగాకు వాడటం వలన వివిధ రకాల నోటి క్యాన్సర్ మరియు లంగ్ క్యాన్సర్ ద్వారా మరణిస్తున్నారని ప్రజలకు పొగాకు వాడకం వలన వచ్చు అనారోగ్య సమస్యలపై అవగాహనా కల్పించాలని తెలిపారు కార్యక్రమంలో డాక్టర్ రమేష్,పిఓ ఎన్ సిడి,విష్ణు ఎన్సిడి ఏపీడిమాలజిస్ట్, దంత వైద్య కలశాల విద్యార్థులు మరియు ఎన్జీవోలు పాల్గొన్నారు.

మంత్రి మండిపల్లితో గురివిరెడ్డి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మార్తల గురివిరెడ్డి మరియు కేసి కెనాల్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ వైస్ చైర్మెన్ డి.గురివి రెడ్డిలు కలిశారు. శనివారం ప్రొద్దుటూరుకు విచ్చేసిన రాష్ట్ర రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పెద్దాయన, ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి కార్యాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని సీనియర్ తెదేపా నాయకులు మార్తల గురివిరెడ్డి కలిసి కరచాలనం చేశారు.

మానవ మృగాన్ని ప్రజల సమక్షంలో నడిరోడ్డుపై ఉరి తీయాలి

ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : మానవ మృగం రహంతుల్లాను ప్రజల సమక్షంలో నడిరోడ్డుపై ఉరి తీయాలని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్ డిమాండ్ చేశారు. కడప జిల్లా మైలవరం మండలం ఎ కంబాలదిన్నె లో చిన్నారిని చిదిమేసిన ఘటన చాలా బాధాకరం అన్నారు. శనివారం ఉదయం మైసూరువారిపల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని మామిడికాయల యార్డు సమీపంలోని నియోజకవర్గ జనసేనపార్టీ ప్రధాన కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కూటమి ప్రభుత్వం కఠిన చర్యలు చేపడుతుం దన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ పగడాల వరలక్ష్మి, సర్పంచ్ కారుమంచి సంయుక్త మాట్లాడుతూ 4 సంవత్సరాల చిన్నారి దీక్షిత్ పై అత్యాచారం చేసి హత్య చేసి ముళ్ల పొదల్లో వేసి అమాయకత్వాన్ని ప్రదర్శించిన మానవ మృగం రహంతుల్లా ను తిరగనియ్యరాదని తక్షణం ఉరి తీసి చిన్నారి ఆత్మకు శాంతి చేకూర్చాలన్నారు. ఇలాంటి మానవ మృగాలను తిరగనిస్తే చిన్నారుల ప్రాణాలను చిదిపేస్తారన్నారు. జనసేనపార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర మాట్లాడుతూ చిన్నారి అత్యాచార ఘటన మనసును కలిసివేసిందన్నారు. ఇలాంటి కామాంధులపై ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం మొట్టమొదట మత్తు పదార్థాలను తయారు చేసే ఫ్యాక్టరీలను మూత వేయాలని డిమాండ్ చేశారు.గంజాయి, గుట్కాహన్స్ తదితర మత్తు పదార్థాల వలన మానవ మృగాలు సంచరిస్తున్నాయన్నారు. గంజాయి రహిత సమాజాన్ని నిర్మిద్దామన్నారు. గంజాయి నిర్మూలనకు ప్రణాళిక సిద్ధం చేసి ప్రభుత్వ హైస్కూల్, కళాశాలలో అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేసి విద్యార్థులలో చైతన్యం తీసుకువద్దామన్నారు. ఈ సమావేశంలో జనసేనపార్టీ నాయకులు పిసిఎన్ బ్రదర్స్ పగడాల చంద్రశేఖర్, వెంకటేష్, ముద్దపోలు రామసుబ్బయ్య, అలం రమేష్, తాతంశెట్టి నరసింహ ప్రసాద్, శ్రీధర్, శంకరనారాయణ, కనుపర్తి శంకరయ్య, ఆఫీసు ఇంఛార్జి కోలా హరి తదితరులు పాల్గొని చిన్నారి అత్యాచార ఘటనను తీవ్రంగా ఖండించారు.

దశాబ్దాల సమస్యకు పరిష్కారం

ఎమ్మెల్యే ఆది చొరవతో గ్రావెల్ రోడ్లు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక హనుమనగుత్తి రస్తాలోని నాపరాళ్ల పాలిషింగ్ యూనిట్లకు సంబంధించిన రస్తాలు అధ్వాన్నంగా ఉన్న సంగతి అందరికీ తెలిసిందే. దశాబ్దాల కాలంగా ఇక్కడి రోడ్ల అభివృద్ధికి నోచుకోలేదు. కొందరు పరిశ్రమల యజమానులు తమ సమస్యను స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చదిపిరాళ్ల ఆదినారాయణ రెడ్డి దృష్టికి తీసుకుపోగా గ్రావెల్ రోడ్ల ఏర్పాటుకు ఆయన చర్యలు తీసుకున్నారు. అలాగే పరిశ్రమల ప్రాంతంలో వీధి దీపాలు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే సూచించినట్లు మున్సిపల్ అధికారులు చెబుతున్నారు. ప్రత్యేక నిధులతో ఇక్కడ గ్రావెల్ రోడ్లు ఏర్పాటు చేస్తున్నారు.

వైవియూ పీజీ కళాశాల ప్రిన్సిపల్‌గా

ఆచార్య శ్రీనివాస్ నియామకం

విశాలాంధ్ర-కడప వైవీయూ : యోగివేమన విశ్వవిద్యాలయ కళాశాల ప్రిన్సిపాల్‌గా బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగం ప్రొఫెసర్ టి. శ్రీనివాస్ నియమితులయ్యారు. విశ్వవిద్యాలయ వైస్-ఛాన్సలర్ ఆచార్య అల్లం శ్రీనివాస రావు ఉత్తర్వులు జారీ చేశారు. ఉత్తర్వుల పత్రాలను ఆచార్య శ్రీనివాస రావు, రిజిస్ట్రార్ ఆచార్య పి.పద్మ శ్రీనివాస్‌కు అందజేశారు. ప్రిన్సిపల్ పోస్టుతో పాటు కడపలోని వై.వి.యు. హాస్టళ్ల (బాలురు, బాలికలు) చీఫ్ వార్డెన్‌గా బాధ్యతలు చేపట్టారు. ఇదివరకు ప్రిన్సిపాల్, వసతిగృహాల చీఫ్ వార్డెన్‌గా పనిచేసిన ఆచార్య ఎస్ రఘునాథ్ రెడ్డి పదవీకాలం పూర్తి కావడంతో ఆ బాధ్యతల నుంచి రిలీవ్ అయ్యారు.

గోపాల్ రెడ్డి సేవలు ప్రశంసనీయం

పదవీ విరమణలో ఘనంగా సత్కారం

విశాలాంధ్ర-కడప: విధి నిర్వహణలో గోపాల్ రెడ్డి అందించిన సేవలు ప్రశంసనీయమని ఆయన అంకితభావంతో విధులు నిర్వహిస్తూ వచ్చారని సర్వజన ఆస్పత్రి పరిపాలన సిబ్బంది ఆయన సేవలను కొనియాడారు. కడప ప్రభుత్వ క్యాన్సర్ కేర్ సెంటర్లో ఏవోగా పనిచేస్తున్న గోపాల్ రెడ్డి శనివారం పదవి విరమణ పొందారు. ఈ సందర్భంగా పరిపాలన విభాగం సిబ్బంది గోపాల్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పదవి విరమణ ప్రతి ఉద్యోగికి తప్పనిసరి అని అన్నారు .గోపాల్ రెడ్డి తన సర్వీస్ లో విధినిర్వహణ కు ఎంతో ప్రాధాన్యం ఇచ్చారని అన్నారు.పదవి విరమణ చేస్తున్న ఆయనకు శేష జీవితంలో అంతా మంచే జరగాలని కోరుకుంటున్నారన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ లు శ్యామల, బక్క వెంగలరావు, సి. వై .చందన పాల్గొన్నారు.

నేడు వైఎస్ రాజారెడ్డి క్రికెట్ స్టేడియంలో

"ఫ్యామిలీ యోగా"..!!

జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : కడప లోని వైఎస్ రాజారెడ్డి క్రికెట్ స్టేడియం మైదానంలో ఆదివారం నిర్వహించే "ఫ్యామిలీ యోగా" కార్యక్రమంలో ఆసక్తి కలిగిన వారు కుటుంబ సభ్యులతో హాజరు కావాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పిలుపునిచ్చారు. "యోగాంధ్ర- 2025" మాసోత్సవాల్లో భాగంగా.. ప్రత్యేకించి ఈ ఆదివారం (జూన్ 1వ తేదీ) ఉదయం 6 నుండి 8 గంటల వరకు ఫ్యామిలీ యోగా కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో పిల్లలు, తల్లిదండ్రులు, అవ్వతాతలు మొదలైన మూడు కేటగిరీలకు చెందిన కుటుంబ సభ్యులు కలిసి పాల్గొనాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. మే 21 నుండి జూన్ 21 వరకు నెల రోజుల పాటు జరిగే ఈ యోగా కార్యక్రమాల్లో ప్రజలంతా భాగస్వామ్యం కావాలని, అంతర్జాతీయ యోగా వేడుకలను విజయవంతం చేయాలన్నారు. ప్రతిఒక్కరూ యోగా ఆవశ్యకతను తెలుసుకుని ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాలన్నారు.

సమాజానికి సేవ చేయడమే పోలీసుల లక్ష్యం

- అదనపు ఎస్పీ వెంకటాద్రి

విశాలాంధ్ర-రాయచోటి: సమాజంలోని అరాచకాలు అక్రమాలు అవినీతులు దౌర్జన్యాలు దొంగతనాలు మాఫియా ముఠాలను అంతం చేస్తూ సమాజ సేవ చేయడమే పోలీసు లక్ష్యమని అన్నమయ్య జిల్లా అదనపు ఎస్పీ వెంకటాద్రి అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో శనివారం పదవి విరమణ చేసిన పోలీసులకు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అదన ఎస్పీ వెంకటాద్రి మాట్లాడుతూ పోలీసు ఉద్యోగంలో చేరి పదవి విరమణ చేస్తున్న పోలీసులు వీరి సర్వీస్ లో ఎన్నో ఒడిదుడుకులను కష్టాలను, నష్టాలను అనుభవించి ఉంటారని చెప్పారు. పదవీ విరమణ తర్వాత కుటుంబ సభ్యులతో గడుపుతూ ఆరోగ్యంపై దృష్టి సారించాలని సూచించారు. తంబళ్లపల్లె పోలీస్ స్టేషన్ ఎఎస్ఐ సుబ్రహ్మణ్యం, జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఏఎస్ఐలు నారాయణరాజు, ఉమర్ ఆలీ, సీనియర్ అసిస్టెంట్ హేమలతలు పదవి విరమణ సత్కారం పొందారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పి శ్రీనివాసులు పలువురు పోలీస్ అధికారులు పోలీసులు పదవి విరమణ పొందిన వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.